# సూర్య
www.suryaa.com

## విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

కొత్తగూడెం అర్బన్, కొత్తగూడెం క్రైమ్, పాల్వంచ రూరల్, అశ్వారావుపేట రూరల్

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

భద్రాద్రి కొత్తగూడెం సూర్య బ్యూరో,సెల్ : 9704743255



# సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి...




మంగళవారం 26, నవంబర్ 2024 | 8 పేజీలు




## భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం

- జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు : మంత్రి తుమ్మల
- నియోజకవర్గ అభివృద్ధికి మరింత సహకారం అందించండి : ఎమ్మెల్యే కూనంనేని
- కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )- రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలపడమే కాకుండా ధనిక జిల్లాగా తీర్చిదిద్దడమే మా అందరి లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం పర్యటనలో భాగంగా మొదట నందతండా నుంచి వికలాంగుల కాలనీ వరకు నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకటరావులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ.1.50 కోట్లతో కొత్తగూడెంలో నిర్మాణం చేసిన గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా సభా అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రివర్గ సంపూర్ణ సహకారం అందిస్తోందని, ప్రజల దీర్ఘకాలిక సమస్యలతో పాటు ఎన్ఎండిసి, మైనింగ్ యూనివర్సిటీ, కేటీపీఎస్ విద్యుత్ ప్లాంట్ వంటి ఏర్పాటు

2లో

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )- విద్యార్థులకు నాణ్యమైన , పరిశుభ్రమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ,ట్రైబల్ మధ్యాహ్న భోజన పథకం అమలు లో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ట్రైబల్ వెల్ఫేర్ డిడి మణమ్మ తో కలిసి జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు , సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని హాస్టల్స్ ను జిల్లా , మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని హాస్టల్స్ ను నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

2వ పేజీలో...



## ఆవేశం క్షణికం... ఆవేదన శాశ్వతం

### క్షణికావేశంలో వివాహిత మృతి

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- సమస్యలు శాశ్వతం కాదని, వాటికి పరిష్కార మార్గం వెతకలేక ఆయుషు ఇంకా ఉందని తెలిసినా అర్థంతరంగా తనువు చాలిస్తున్నారు. క్షణికమైన ఆవేశంలో నిర్ణయాలు తీసుకొని అయినవారికి శాశ్వత ఆవేదన మిగులుస్తున్నారు.కష్టాలను ఎదుర్కోలేని బలహీనత, బాధలను భరించలేని నిస్సహహిత, ఆలోచనలను అదుపు చేసుకోలేని మనస్తత్వంతో ఆత్మహత్య అనే విపరీత నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో ఇటువంటి ఘటనలు పెరుగుతున్నట్లు ఆందోళన కలిగించే విషయం. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని మల్సూర్ తండాలో సోమవారం విషాద ఘటన జరిగింది.



## రూ.3.82 లక్షల గంజాయి పట్టివేత

- పోలీసుల అదుపులో నలుగురు
- హెూండా సిటీ కారు, ఐదు సెల్ఫోన్లు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన పాల్వంచ సీఐ వినయకుమార్

బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్ )- వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 15.300 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు పాల్వంచ సీఐ వినయ్ కుమార్ బూర్గంపహాడ్ పోలీసుస్టేషన్లో సోమవారం వెల్లడించారు. ఆదివారం సాయంత్రం ఎస్సై రాజేష్ తన సిబ్బందితో కలిసి సారపాక పల్లెప్రకృతివనం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హెూండా సిటీ కారు అనుమానాస్పదంగా కనిపించడంతో కారును ఆపి తనిఖీలు నిర్వహించారు.

2వ పేజీలో...

## సిసీయస్ ఏసీపీగా భాధ్యతలు స్వీకరించిన యండి.సర్వర్



ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సీసీఎస్ ఏసీపీగా యండి.సర్వర్ సోమవారం భాధ్యతలు స్వీకరించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డీజీపీ కార్యాలయం హైదరాబాదు నుండి ఖమ్మం సీసీఎస్ కు బదిలీపై వచ్చారు.

# భద్రాద్రిని ధనిక జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం








మొదటి పేజీ తరువాయి

అంశాలను ప్రభుత్వం ముందు ఉంచానని జిల్లా కేంద్రం అభివృద్ధి సాదించేందుకు మరింత దోహదపడుతుందని, ప్రభుత్వం ప్రేత్యేక ద్రుష్టి సారించి సహకారం అందించాలని కోరారు. ప్రతిపాదనలో ఉన్న అభివృద్ధి పనులకు సత్వరమే నిధులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రంథాలయాల్లో ప్రధానంగా సమకాలిక అంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు గత చరిత్ర తెలిపేలా పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులో ఉంచడం వల్ల విద్యార్థులు, అభ్యర్థులకు ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 600 గ్రంథాలయాలను పునరుద్ధరించాలని వాటిలో అవసరమైన పుస్తకాలతో పాటు ఫర్నిచర్, మౌలిక వసతులను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు.అన్ని వనరులకు నిలయంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూనే, వైద్యం, రహదారుల ఏర్పాటు వంటి పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ జిల్లా అయినందున ప్రత్యేక దృష్టితో గతంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకుల పాఠశాలల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేశానని తెలిపారు. గతంలో భద్రాద్రికి అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామని, మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లందు మీదుగా హైదరాబాద్‌కు త్వరలోనే అందుబాటులోకి తెనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి ఒత్తిడి తీసుకొస్తున్నామని అది కార్యరూపం దాల్చితే దక్షిణ అయోధ్య భద్రాచలం నుంచి ఉత్తర భారతదేశానికి అనుసంధానం ఏర్పడే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు, ఆదిలాబాద్, కొత్తగూడెంలలో ఎయిర్ పోర్ట్‌ల ఆలోచన చేస్తుందని దీనికి సంబంధించి కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపడితే సింగరేణి, బీటీపీఎస్, నవభారత్,ఐటీసీ, హెవీవాటర్ ప్లాంట్ వంటి పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఎక్కువ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. దీని విషయంలో స్థల పరిశీలన సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలవరం పూర్తయితే నావిగేషన్ విభాగంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకుంటామని,గోదావరిని నౌకాయానికి ఉపయోగించుకున్నట్లయితే అతి తక్కువ ధరలకే ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు విషయంలో కొంత గ్యాప్ ఏర్పడిందని, రోడ్లు భవనాలశాఖ మంత్రితో మాట్లాడుతానని చెప్పారు. కొత్తగూడెం రింగురోడ్డు కోసం రూ.400 కోట్ల మంజూరు చేపించామని దానికి కూడా డిపిఆర్ పూర్తి చేసి టెండర్లకు వెళ్లాలని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. రైతులు ఇతర పంటలు వేయడం ద్వారా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వాటి నుంచి బయట పడాలంటే తప్పకుండా ఆయిల్ ఫామ్ పంటను ఎంచుకోవాలని సూచించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువ ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని ఈ పంటను సాగు చేస్తున్న రైతులు సుఖసంతోషాలతో ఉన్నారని చెప్పారు. కొత్తగూడెంలో ఆయిల్ ఫామ్ రైతుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఫర్ ఆయిల్ ఫామ్ ఇనిస్ట్యూషన్ కొత్తగూడెం గరిమెళ్లపాడులో ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాల్వంచకు సైతం మరొక బైపాస్ రోడ్డును మంజూరు చేశామని, దానికి కూడా త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. కొత్తగూడెంను తప్పకుండా కార్పొరేషన్‌గా ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కార్యాలయంలో దీనిపై మాట్లాడామని దానిపై సుముఖంగా వ్యక్తం చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయ సహకారాలతో జిల్లాను అభివృద్ధిలో అగ్రభాగంలో నిలపాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల చైర్మన్ రియాజ్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైరాకు ఇంటిగ్రేటెడ్ రేసిడెన్షియల్ స్కూల్ మంజూరు పట్ల హర్షం

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

### రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల పరిధిలోని పాపకొల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. వైరా నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని,ప్రజా పాలనలో ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయమని టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ అన్నారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయించిన రాందాస్ నాయక్ చిత్రపటానికి పాపకొల్లు గ్రామంలోని రాజీవ్ బొమ్మ సెంటర్ వద్ద పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ధర్మరాజుల వెంకటనారాయణ,యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి వంశీ,నిమ్మటూరి కనకయ్య,రోకటి రంగారావు, కుదురుపాక సోమయ్య,నిమ్మటూరి ముత్తయ్య, బాదావత్ బాలు,డాక్టర్ శ్రీనివాస చారి,చౌడం నరసింహారావు, నిమ్మటూరి సీతారాములు,అక్కుల నాగరాజు,నిమ్మటూరి శ్రీను, గరిటెపల్లి శ్రీను,యాస ప్రసాద్, నునావత్ కిషన్,లేగల లాలయ్య,నిమ్మటూరి వీరయ్య,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చండ్రుగొండ నూతన ఎస్సైగా శివరామకృష్ణ బాధ్యతలు స్వీకరణ

**చండ్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** చండ్రుగొండ నూతన ఎస్సైగా పి శివరామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చండ్రుగొండ ఎస్సైగా పనిచేస్తున్న గంజి స్వప్న డ్యూటీమీట్ లో భాగంగా ఝూర?ండ్ వెళ్తున్నారు. అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న అదనపు ఎస్సై శివరామకృష్ణ చండ్రుగొండ ఎస్సైగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మొదటి పేజీ తరువాయి

అధికారులందరూ తమ పరిధిలోని హాస్టల్స్ ను వ్యక్తిగతంగా వెళ్లి పరిశీలించి, హాస్టల్స్ లో నెలకొన్న పరిస్థితులు ఉన్న సమస్యలపై ఫోటోలతో కూడిన నివేదిక అందించాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించి రిజిస్టర్లలో సంతకం చేయాలన్నారు. హాస్టల్స్ కు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. హాస్టల్స్ లోని స్టోర్ రూమ్ లలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ లోని వంట గదులలో పరిశుభ్రత పాటించాలన్నారు. హాస్టల్స్ సరఫరా బియ్యం శుభ్రం చేసిన తర్వాత స్టోర్ రూమ్ లో భద్రపరచాలన్నారు. ముందుగా వచ్చిన బియ్యాన్ని వంటకు ఉపయోగించాలని ఆయన అన్నారు. పాఠశాలలో ఉత్సాహవంతులైన విద్యార్థిని విద్యార్థులలో ఒకరిని లీడర్ గా నియమించి పరిశుభ్రత పాటించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులు తామే తమ ప్లేట్లను శుబ్రం పరచుకోకుండా, హాస్టల్స్ లో వర్కర్లు శుభ్రం చేసి ప్లేట్లను భద్రపరిచేందుకు సౌక ర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్స్ మరియు పాఠశాలల్లో పరిశుభ్రమైన , నాణ్యమైన ఆహారం అందించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ లు , హాస్టల్ వార్డనులదే అని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ముందుగా అన్ని హాస్టల్స్ ను అధికారులు సందర్శించి సోలార్ వాటర్ హీటర్లు ఎన్ని ఉన్నాయి ఎన్ని పనిచేస్తున్నాయి లేదా కొత్తగా ఎన్ని కావాలి అనే పూర్తి వివరాలను నివేదికలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా గర్ల్స్ హాస్టల్ లో మరుగుదొడ్ల సదుపాయాల గురించి నివేదికలను అందించాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన , ఆరోగ్యవంతమైన ఆహారం అందించాలని, దానికి గాను కావలసిన పరికరాలు లేదా వస్తువులు, నెలకొన్న సమస్యలు నివేదికలు అందజేయడం ద్వారా వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

### ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎనర్జి ఎస్, ఎం సి సి , డిసిసి పనుల ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు ప్రజాప్రతినిధులు , అధికారుల సమక్షంలో నిర్వహించాలన్నారు. రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయం 11 గంటలకు అధికారులందరూ ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ క్రింద కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని, దానికి అనుగుణంగా కంప్యూటర్ ఆపరేటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజా ప్రతినిధులు, మాజీప్రజా ప్రతినిధులు అందరి గృహ సర్వే పూర్తి అయినది లేనిది సరిచూసుకోవాలని తాసిల్దారులను ఆదేశించారు. ఏ ఒక్క ఇంటిని వదలకుండా 100% సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఆవేశం క్షణికం... ఆవేదన శాశ్వతం

మొదటి పేజీ తరువాయి

క్షణికావేశంలో క్రిమి సంహారక మందు తాగి భూక్య త్రివేణి(లక్ష్మి)(21) అనే వివాహిత మరణించింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మల్సూర్ తండా కు చెందిన భూక్య నాగరాజు ఇంటికి సోమవారం ఉదయం భిక్షాటనకు వచ్చిన స్వాములకు వేసే భిక్ష విషయంలో భార్య భర్తల మధ్య జరిగిన చిన్న రగడతో మనస్థాపము చెందిన త్రివేణి క్రిమిసంహారక మందు తాగి మరణించిందన్నారు.త్రివేణికి అభం శుభం తెలియని ఇద్దరు కుమారులు.పెద్ద కుమారుడు చైతన్య మహేష్(2), చిన్నబాబు రిత్విక్ మహేష్కి 11 నెలలు.త్రివేణి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయానికి ముక్కుపుచ్చలారని ఇద్దరు పిల్లలకు,కుటుంబ సభ్యులకు తీరని ఆవేదన మిగిల్చింది.త్రివేణి తల్లిదండ్రులైన బోడ శ్రీను,బుజ్జి ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కొండలరావు కేసు నమోదు చేసి మృతురాలి దేహాన్ని పోస్టుమార్టంకు తరలించి విచారణ చేపట్టారు.

# రూ.3.82 లక్షల గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

కారు డ్రైవర్ తోపాటు మరో ముగ్గురు ఉండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి జిల్లా కలిమిలకు చెందిన కారు డ్రైవర్, యజమాని శ్యామల్ సర్కారుతో పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రం మురేనాజౌర జిల్లా బలబంట కప్పురకు చెందిన దీవన్సింగ్ కుస్వ, అదే జిల్లా రంద్ర గాల్వియర్ కు చెందిన మున్ని కుస్వ, అదేజిల్లా సికరౌడ గ్రామానికి చెందిన రాజిపాల్ కుస్వలు కారులో చింతూరు నుంచి గంజాయి ఖమ్మం అక్కడి నుంచి మధ్యప్రదేశ్ కు ఇక్కడ తరలిస్తున్నామని చెప్పినట్లు వెల్లడించారు. కారులో 15,300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని గంజాయి రవాణాకు ఉపయోగించిన కారు (ఏపీ09 చీజీ8 155), ఐదు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకుని ఆ నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు సీఐ వివరించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ. 3,82,500 ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్న హరిబాబు





### హరిబాబు ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శప్రాయం

### సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**పాల్వంచ ,సూర్య (మెజార్ న్యూస్ )-** తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలు జిల్లా లో జరిగిన స్వేరో ఏడవ జాతీయ కన్వెన్షన్ లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన ఏరో సంస్థల అధినేత తాళ్లూరి హరిబాబు ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్నారు. సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హరి బాబుకు ఉత్తమ వ్యాపారవేత్త పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలైన ఎదుర్కొని వెనకడుగు వేయకుండా హరిబాబు అంచలంచెలుగా ఎదిగిన తీరు నేటి యువతకు ఆదర్శప్రాయం అన్నారు. హరిబాబు తన తెలివి తేటలతో అంచలంచెలుగా ఎదుగుతూ నలుగురికి ఉపాధిని చూపిస్తూ నేడు మేము ఎవరికీ తక్కువ కాదు అని నిజం చేశారన్నారు . ఒక స్వేరోగా హరిబాబు ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ తో తన వ్యాపారాన్ని ప్రారంభించి నేడు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నర్సింగ్ కళాశాలకు అనుమతిని తీసుకొచ్చి తన సొంత ఊరైన పాల్వంచలో నర్సింగ్ కళాశాల ప్రారంభించడం సంతోషదాయకమని కొనియాడారు.అదే విధంగా ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్న హరిబాబు మాట్లాడుతూ మొక్కవోని ధైర్యం వెనకడుగు వేయని పట్టుదల ఉంటే ఈ ప్రపంచంలో మనకు అసాధ్యం అంటూ ఏమీ లేదని పెకొన్నారు . నేడు ఉత్తమ వ్యాపారవేత్తగా అవార్డును అందుకోవటం చాలా ఆనందంగా ఉందని నన్ను అనుక్షణం ప్రోత్సహిస్తూ తమ విలువైన సలహాలు సూచనలు అందిస్తూ సహకరించిన సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ అవార్డు అందుకోవడానికి సహకరించిన తన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు .

# పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

### రద్దు చేసిన రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి

### ఎన్నికల సమయంలో ఎంఎల్ఏ ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని, పట్టణంలో రద్దు చేసిన రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.సోమవారం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ నాయకుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంఎల్ఏగా గెలిపిస్తే పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం గెలిచాక అమలు చేయకపోవడం పరిపాటిగా మారిందని,ఇప్పుడు ఉన్న శాసన సభ్యులు గతంలో 2009 లో కూడా హామీ ఇచ్చారని గుర్తుచేశారు.అదేవిదంగా పాల్వంచ పట్టణ పరిధిలో గల 727,817,444,999 సర్వే నెంబర్లలో గత ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని,రిజిస్ట్రేషన్ లు నిలిచిపోవడంతో అమ్మకాలు,కోనుగులు జరగక లోన్ లు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అదేవిదంగా గెలిచాక జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తానని ప్రకటించిన హామీని,ఎన్నికలకు ముందు ఎంఎల్ఏ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో లిసాయి,కటికాల రంజిత్,వంగా రవిశంకర్,ఈసం మురళిలి తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన సభను విజయవంతం చేయండి

### గోడ పత్రికలు- కరపత్రాలు ఆవిష్కరణ

### జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరగకుండా అందరం అసంఘటితం కావలసిన సమయం ఆసన్నమైందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం మాల మహానాడు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు తీవ్రంగా అన్యాయం జరిగే అవకాశం ఉందని, మాలలకు అన్యాయం జరగకముందే అప్రమత్తంగా ఉండి హక్కుల కోసం పోరాడకపోతే మనగడ ఉండదని. ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 1న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో మాలల సింహ గర్జన సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. దీనికి మండలంలో ఉన్న మాలలు విధిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సింహగర్జనకు సంబంధించిన గోడ పత్రికల, కరపత్రాలన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గండూరి శ్రీనివాసరావు, పాల్వచ పట్టణ అధ్యక్షులు కలువ రామారావు, మండల నాయకులు చల్లా పుల్లయ్య, చల్లా రాంబాబు, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, నల్లబెల్లి వెంకటేశ్వర్లు, పెంకె వెంకటేశ్వర్లు, చల్లా లక్ష్మణరావు, రుంజ లక్ష్మణరావు, వెంకటేష్, బాలస్వామి, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం పూజలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** మాసం చివరి సోమవారం పురస్కరించుకుని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, శ్రీ కోదండ రామాలయంతో పాటు పలు ఆలయాల్లో అర్చకులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని అవరణంలో భక్తులు దీపాలను వెలిగిచారు. ఆలయంలో రుద్రాభిషేకం, ప్రాకారోత్సవం, కార్తీక దీపారాధన, శివపార్వతులకు గ్రామోత్సవం నిర్వహించారు. మండలంలోని తదితర గ్రామాల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# కె ఓ సి రోడ్డు మరమత్తులు వెంటనే చేపట్టాలి



**టేకులపల్లి సూర్య(మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండల కేంద్రం నుంచి కోయగూడెం ఉపరితల గని వరకు సింగరేణి రోడ్డు మరమత్తులు చేపట్టాలని భారత కార్మిక సంఘాల సామాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ డిమాండ్ చేశారు. కే ఓ సి నుంచి ఇల్లందు, నవభారత్, బిపిఎల్, కొత్తగూడెం, ఇతర ప్రాంతాలకు బొగ్గు సరఫరా చేస్తున్న బొగ్గు లారీల వలన తుమ్మల చలక, సామ్య తండా, తుమ్మలచెలక స్టేజి, అంజనేయపాలెం, అందుగుల గూడెం, టేకులపల్లి తదితర గ్రామాలలో రోడ్డు గుంతలు పది అధ్వాన్నంగా తయారైందని తెలిపారు. సింగరేణి మరమ్మత్తులు చేపట్టకపోవడం మూలాన దుమ్ము, దూళితో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాహనదారులు, పాదాచారులు అనేక అవస్థలు పడుతున్నారని వివరించారు. దుమ్ము ధూళితో దగ్గు. జలుబు .అస్తమా ఇంకా ఇతర రకరకాల వ్యాధులతో మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య సమస్యలను సింగరేణి విస్మరిస్తుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం వస్తున్న దుమ్ము దూళిని ప్రత్యక్షంగా చూసుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. తక్షణమే రోడ్డు మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టకపోతే ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రాకపోకలను అడ్డుకుంటామని ఆయన సింగరేణి యాజమాన్యమును హెచ్చరించారు.

# ఊకే అబ్బయ్య మృతి బాధాకరం

### పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనాధం



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య మృతి బాధాకరమని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిశాల రామనాథం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. అబ్బయ్య 1983 లో సిపిఐ నుండి బూర్గంపహాడ్ ఎమ్మెల్యే, టీడీపీ నుండి ఇల్లెందు నియోజకవర్గంలో రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి ప్రజలకు ఎన్నో సేవలందించారని కొనియాడారు. ప్రజాక్షేత్రంలో ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయిన అబ్బయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# డేటా నమోదులో తప్పులు లేకుండా చూడాలి

### ఆపరేటర్లకు సలహాలు ఇచ్చిన తహసీల్దార్ అద్దంకి నరేష్



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)-**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆపరేటర్లకు తాసిల్దార్ అద్దంకి నరేష్ సూచించారు. సోమవారం పినపాక మండలం రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆయన ఆపరేటర్లతో మాట్లాడుతూ నిబంధనలను పక్కాగా పాటిస్తూ, అన్ని వివరాలను ఆన్లైన్లో జాగ్రత్తగా నమోదు చేయాలని వారికి సూచించారు. త్వరితగతిన ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని, ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలన్నారు. ఆన్లైన్లో వివరాలు నమోదు సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైనా, సాంకేతిక పరమైన సమస్యలు ఏవైనా ఉత్పన్నం అయితే, వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, ఎంపీఓ వెంకటేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి లో గెలుపొందిన బాలికలను అభినందించిన డాక్టర్ సతీష్ ఖండేల్వాల్



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ కోకో ఆటల పోటీలలో ప్రథమ స్థానం పొందిన ఇల్లందు బీసీ హాస్టల్ బాలికలు పూజిత మమత రోజా శిరీష్ సరస్వతి బృందాన్ని సామాజికవేత్త సంఘసంస్కర్త గాయత్రి పరివార్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ ఆదివారం ఒక కార్యక్రమంలో అభినందించి మెడల్స్ ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ చదువులతోపాటు ఆటల పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి లోనే కాక జాతీయ స్థాయిలో గెలుపొందాలని ఆశీర్వదించారు.

# తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కూతురు





**ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే కూనంలేని , జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాష**

**కొత్తగూడెం ,సూర్య (మెజార్ న్యూస్ )–** కురిమిళ్ళకుటుంబంలో ఉత్తముడిగా నాయిబ్రాహ్మణసంఘములో మహెూన్నతుడుగా వివాదాలకు తావివ్వని విలువైన వ్యక్తిగా కురిమిల్ల నారాయణ తన జీవన ప్రస్థానాన్ని సాగిస్తూ శనివారం రాత్రి సుమారు పది గంటల సమయంలో తన జీవన ప్రయాణాన్ని ముగిస్తూ అనంత లోకాలకు చేరుకున్నారు .సిద్దిపేట జిల్లా సీసీ పల్లె గ్రామంలో కురిమిళ్ళ వెంకటయ్య, లక్ష్మి, దంపతులకు దివ్య పుత్రుడిగా జన్మించిన కురిమిల్ల నారాయణ నలభై సంవత్సరాలు క్రితం కొత్తగూడెం చేరుకుని బాబు క్యాంపు నాగేశ్వరరావు టాకీస్ ఏరియాలో సెలూన్ ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగించారు . నారాయణకు ఇద్దరు కొడుకులు ఒక కూతురు కొడుకులు ఇద్దరు అనతి కాలంలోనే మరణించడం ఆ మనోవేదనతో నారాయణ అసవ్యస్థకు గురయ్యారు. కొత్తగూడెం ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్య సహాయం పొందుతూనే శనివారం రాత్రి 10 గంటల సుమారు సమయంలో హార్ట్ ఎటాక్‌తో మరణించారు. కురిమిల్ల నారాయణ అంత్యక్రియలకు కొత్తగూడెంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం యావత్ హెయిర్ సెలూన్స్ మొత్తం బంద్ పాటించి వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు . వారి అంత్యక్రియలకు కొత్తగూడెం శాసనసభ్యులు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాష, సిపిఐ జిల్లా నాయకులు వాసిరెడ్డి మురళి, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు అభ్యుదయ కవి నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం,జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ ,బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణ సహెూదరుడు కురిమిళ్ళ శంకర్,జిల్లా నాయకులు ఉబ్బనపల్లి కాశయ్య,మంతెన శాంతారావు,మాదాసు సత్యనారాయణ, కురిమిల్ల దుర్గయ్య, కురిమిల్ల వెంకన్న,కడియాల లాలయ్య కడియాల శ్రీనివాస్ మందల కనకరాజు మాదాసు పరిసరాములు ముత్యాల వేణు అవుదుర్తి రాజేష్ ,కురిమిళ్ళ రవి కురిమిళ్ళ రాజు,కుమార్, నడిగట్టు మల్లేష్, అన్నం దాస్ వెంకటేశ్వర్లు,ఉబ్బనపల్లి శ్రీనివాసరావు, గుంజపొడుగు శంకర్, కొత్తగూడెం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్ర, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకత్వం పాల్గొని నివాళు లు అర్పించారు.

# ఘనంగా కార్తీక నాలుగో సోమవారం పూజలు..







**శివాలయానికి పోటెత్తిన భక్తులు..**

**అన్న ప్రసాదం కోసం బారులు తీరిన భక్తులు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** పవిత్రమైన కార్తీక మాసం నాలుగో సోమవారాన్ని శివాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణ అర్చనలు నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. పుట్టలు నాగశీలనకు పాలు పోసి కార్తీకదీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కార్తీకమాసం కావడంతో అన్న ప్రసాదం కోసం భక్తులు బారులు తీరారు. గోదావరి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, ఎన్నారై రాజశేఖర్– ప్రవల్లిక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హనుమాన్ జంక్షన్ శ్రీహరి– రోహిణి, ఖమ్మం పట్టణం కాకి సైదులు కుమారి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ కార్తీక మాసం మాస శివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 29వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని, కళ్యాణంలో కన్యాదాతలుగా వ్యవహరించవలసిన భక్తులు 9959108107ను సంప్రదించి వివరాలను నమోదు చేయించుకోగలరని తెలిపారు.

# కంప్యూటర్ ప్రింటర్ వితరణ చేసిన ఎన్నారై విశ్వభారత రెడ్డి

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి : ప్రవీణ్ ఐఆర్ఎస్**



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని , విద్యార్థులు చక్కని విద్య అభ్యసించి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఈ బయ్యారం గ్రామానికి చెందిన ఐఆర్ఎస్ ఆఫీసర్ ప్రవీణ్ అన్నారు. ఆయన ఈ బయ్యారం పాఠశాలను సోమవారం సందర్శించారు. బయ్యారం గ్రామస్తులు కంది వెంకట సుబ్బారెడ్డి,వారి కుమారుడు కంది విశ్వభరత్ రెడ్డి ( అమెరికా )లు సొంత ఊరిపై మమకారంతో ఈ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా స్థలం ను చదును చేయుటకు సహకారం అందిస్తున్నట్టుగా తెలిపారు. కంది సుబ్బారెడ్డి, ఐఆర్ఎస్ ప్రవీణ్ చేతుల మీదుగా పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్ ను వితరణగా అందజేశారు. అనంతరం ఎన్నారై కంది విశ్వభరత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు .ఈ కార్యక్రమం లో కంది వెంకట సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొమరం నాగయ్య,పీడీ వీరన్న, జీవశాస్త్ర ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుంది

**సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ ,కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్లకుజిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాచలం ,సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాచలం పోలీస్ స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన సీఐ నాగరాజు రెడ్డి,ఎస్సై శ్రీకాంత్ , కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్లకు ఇటీవల రాష్ట్ర డీజిపి డా.జితేందర్ తమ కార్యాలయంలో రివార్డులను అందజేశారు.రివార్డులను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ప్రభుత్వం గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ భద్రాచలం పోలీస్ స్టేషన్లో పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేశారన్నారు .క్రమశిక్షణ,నిబద్ధతతో పోలీస్ శాఖలో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నయీమ్ ఖురేషి కృషితో షాదీఖానాకు విద్యుత్ సదుపాయం

**స్విచ్ ఆన్ చేసిన ఎండి గౌస్ మొయినుద్దీన్**



**కొత్తగూడెం టౌన్, సూర్య, (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి ప్యూన్ బస్తి షాదిఖాన నిర్మించి దాదాపు 3 దశాబ్దాలు. నిన్నటి వరకు ఈ షాదీఖానాకు విద్యుత్ సదుపాయం లేదు. కాగా ప్రస్తుత ఉర్దూఘర్, షాదీఖానా అధ్యక్షులు ఎంఏ నయీమ్ ఖురేషి మరియు వారి కమిటీ సభ్యుల ప్రోద్బలంతో ప్యూన్ బస్తి షాదీఖానాలో 3 ఫేస్ కరెంట్ సదుపాయాన్ని కల్పించి విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ మైనారిటీ అధ్యక్షులు ఎండి గౌస్ మొయినుద్దీన్ చేతుల మీదుగా విద్యుత్తు దీపాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూఎస్ అధ్యక్షులు ఎండీ అమీర్ ఖాద్రి సాబ్, ఎండీ ఖమర్ సాబ్, ఎండీ అలిముద్దీన్ సాబ్, ఎండీ అలీ సాబ్, ఎండీ బాబుజాని ఖాన్ సాబ్, ఎండీ హమీద్ సాబ్, ఎండీ ఫరీద్ సాబ్, తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి





**కొత్తగూడెం టౌన్,సూర్య,(మేజర్ న్యూస్) –** పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయని జిల్లా ఎస్పి రోహిత్ రాజ్ అన్నారు. కొత్తగూడెం మూడో పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన వెంకటరమణను సోమవారం ఎస్పి రోహిత్ రాజుఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఏఎస్ఐకు పదోన్నతి చిహ్నం స్టార్ ను ఎస్పీ భుజాలపై అలంకరించి అభినందనలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉండాలని సూచించారు. సమస్యలు తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలాలకు చేరుకుని బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తూ ఉండాలని సూచించారు. నీతి నిజాయితీ గా విధులు నిర్వర్తించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు సమాజంలో అధికమవుతాయని సూచించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, మట్టా దయానంద్ విజయకుమార్, ఏ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ని సోమవారం గండుగులపల్లి గ్రామంలో వారి నివాసం లో ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ , ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ లు కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, నరేంద్ర రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చెట్ల నీడే.... షెల్టర్

### - ఇబ్బందుల్లో ప్రయాణికులు



**వైరా టౌన్(సూర్య న్యూస్ ):-** బస్ షెల్టర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని రెబ్బవరం గ్రామంలో గన్నవరం క్రాస్ రోడ్ వద్ద వాహనాల కోసం చెట్ల కింద నిలబడి గంటల కొద్ది ఎదురు చూస్తుంటారు. శీతాకాలం కావడంతో ఉదయం సాయంత్రం ప్రయాణించేవారు చలికి వణుకుతున్నారు. రోజులు గడుస్తున్న ఆర్టీసీ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇటీవల గన్నవరం క్రాస్ రోడ్ వద్ద గల బస్ షెల్టర్ ను గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో ప్రోక్లైన్ సహాయంతో పడగొట్టినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ప్రస్తుతం దాన్ని పూర్తిగా తొలగించారు. కొత్తది నిర్మాణం చేస్తారని ప్రచారం జరిగింది కానీ అలా జరగలేదు. రెబ్బవరం నుంచి నెమలి రూట్ లో సమీప గ్రామాల నుంచి ప్రజలు పట్టణాలు వెళ్లేందుకు కొండకొడిమ గన్నవరం ఖానాపురం గ్రామాల నుంచి నుంచి రెబ్బవరం వస్తే అక్కడ నిరీక్షించేందుకు ప్రస్తుతం బస్ షెల్టర్ లేదు. నిత్యం ఎంతో మంది విద్యార్థులు వైరా ఖమ్మం పట్టణాల్లోని కళాశాలలకు రాకపోకలు సాగిస్తుంటారు .సామూహిక మరుగుదొడ్లు మూత్రశాలలు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే వారికి బహిరంగ విసర్జన తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ప్రయాణ ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## గీత కార్మికుడు ఏడవల్లి మంగయ్యను పరామర్శించిన డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్



**ఖమ్మం : సూర్య (మేజర్ న్యూస్ ):** పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఎడవల్లి మంగయ్య ప్రమాదవశాత్తు తన ఇంటికి ఆవరణలో గల తాటి చెట్టు ఎక్కుతుండగా మోకుజారి తాడిచెట్టు పైనుంచి క్రిందపడి గాయాల పాలయి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న డి సి హెచ్ ఎస్ రాజశేఖర్ గౌడ్ గాయాల పాలైన ఎడవల్లి మంగయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఎటువంటి ఆందోళన చెందవద్దని కావాల్సిన వైద్య సదుపాయాలన్నీ అందజేస్తామని ఆయన తెలిపారు. పరామర్శించిన వారిలో గౌడ సంఘం నాయకులు పోతగాని పుల్లారావు తదితరులు ఉన్నారు.

# స్నానాల లక్ష్మీపురంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన:-ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరా టౌన్(సూర్య న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమ దిశగా నడుస్తుంది. రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటాకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది రైతు ఎప్పుడు కన్నీరు పెట్టకూడదని ఆలోచించి రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు అదే హామీని తూచ తప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క నాయకత్వంలో రైతు పక్షాన పనిచేశారు. అదేవిధంగా ఈరోజు ఎన్నడూ లేని విధంగా ఒక్క వైరా నియోజకవర్గంలోనే ఇప్పటికి 7 నుంచి 8 సార్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది.. అదేవిధంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి వారి ప్రయాణాన్ని సుఖవంతం చేయడమే కాకుండా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా రవాణా వ్యవస్థ ఉండదని ఇంకో విషయం ఏంటంటే ఈనాడు రైతులు కరెంటు బిల్లు కట్టకుండా మోటర్లు రన్ చేసుకుంటున్నారు దానికి కావలసిన కరెంటుని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అదేవిధంగా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ని అందించి అదే విధంగా 500 రూపాయల గ్యాస్ సిలిండర్లు కూడా సబ్సిడీలో అందించడం జరుగుతుంది.. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన లబ్ధిదారులకు అందరికీ ధన్యవాదాలు తెలుపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, దొడ్డ పుల్లయ్య, యడ్లపల్లి వీరయ్య చౌదరి, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, మల్లు రామకృష్ణ,మట్టూరి కృష్ణారావు, పొట్టపల్లి శ్రీను, మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దర్శి చెన్నారావు, చింతనిప్పు మాధవరావు, కట్ల సంతోష్, జవ్వాజి నాగరాజు, మట్టూరి నాగేశ్వరరావు, శీలం నాగిరెడ్డి, సేలం సురేందర్ రెడ్డి, గాంధీ, తోటకూర నాగేశ్వరరావు, నర్వనేని గోపాలరావు,సత్తెనపల్లి నరసింహారావు, అధికారులు వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి ఏడి కరుణ శ్రీ, ఏవో మంజు ఖాన్, పాల్గొన్నారు..

## భయపెడుతున్న విద్యుత్ నియంత్రిక



**వైరా టౌన్( సూర్య న్యూస్):-** మండల పరిధిలోని పాలడుగు గ్రామ పదో వార్డు నందు గల విద్యుత్ నియంత్రిగా తక్కువ ఎత్తులో ఉండి చుట్టూ పిచ్చి మొక్కలతో ప్రమాదకరంగా ఉంది. నిత్యం అటువైపు ప్రజలుసంచరిస్తుంటారు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందని గ్రామస్తులు భయపడుతున్నారు. విద్యుత్ నియంత్రగ చుట్టూ రక్షణ కంచి ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## బస్సు సర్వీసులను పొడిగించాలి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** ఖమ్మం డిపో నుంచి బోనకల్ మండల పరిధిలోనే గార్లపాడు వరకు వస్తున్న ఆర్టిసి బస్సును, ఖమ్మం డిపో నుంచి చింతకాని మండలం ప్రొద్దుటూరు వరకు వస్తున్న ఆర్టీసీ బస్సును బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామ వరకు పొడిగించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మండల ప్రజావాణిలో సంబంధిత అధికారులకు మండల సిపిఎం పార్టీ నాయకత్వం వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించిన తహసిల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి లు సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకార్యదర్శి తన్నీరు సురేష్, నాయకులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు పంతు, జోనిబోయిన గురవయ్య, గుగులోతు నరేష్, కొంగర భూషయ్య, మందా వీరభద్రం పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామంలో శివాలయంలో ఘనంగా శివలింగానికి అన్నాభిషేకం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి కారేపల్లి నవంబర్25)మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్ వున్న శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ శివాలయంలో సోమవారం శివలింగానికి అన్నాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసంలో ఆఖరి సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచి ఆలయానికి భక్తులు చేరుకొని శివలింగానికి పూజలు నిర్వహించారు. శివాలయ భక్తమండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నాగసాయి శర్మ,వెంకటేశ్వరరావు శర్మ లు స్వామివారికి 30 కేజీల బియ్యంతో అన్నాభిషేకం నిర్వహించారు. అభిషేకానంతరం స్వామివారికి నిర్వహించిన అన్నాన్ని భక్తులకు ప్రసాదంగా అందజేశారు.

## ఐకేపీ కేంద్రం ద్వారా రైతుల ధాన్యం కొనుగోలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి నవంబర్ 25)ఐకెపి కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు సింగరేణి మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రం ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు సిబ్బంది సోమవారం తెలిపారు. సింగరేణి మండల ఐకెపి సీసీ చైతన్య ఆధ్వర్యంలో మండల సమైక్య అధ్యక్షురాలు సుహాసిని నేతృత్వంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 500 క్వింటాల ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్టు వారు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించినట్టుగానే సన్న రకాల వడ్లకి క్వింటాకు 23 20 ధర చెల్లించుటతోపాటు 500 రూపాయల మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసి చైతన్య, మండల సమైక్య అధ్యక్షురాలు సుహాసిని, సింగరేణి సమైక్య నాయకురాలు కృష్ణవేణి,సిబ్బంది నాగలక్ష్మి,ఏఈఓ మున్ని పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం సందర్భంగా పలు శివాలయలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట





**సత్తుపల్లి ఇమేజెస్ సూర్య న్యూస్:** కాకర్లపల్లి, బెతుపల్లి గ్రామంలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా శివాలయలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమం ను భక్తులు తో కలిసి నిర్వహించారు. ఈ కార్య క్రమం లో సత్తుపల్లి పట్టణ, మండలం, కాకర్లపల్లి , బేతపల్లి గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# రైతన్నలారా...నేను ఎలా సహాయ పడగలను?

**-హార్వెస్టర్ పై కూర్చుని పంట కోతలు పరిశీలన, -పొలం గట్టున రైతులతో ముచ్చటించిన కలెక్టర్**







**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
పకృతి వైపరీత్యాలను తట్టుకొని ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇంటికొస్తున్న వేళ రైతన్నలకు పెద్ద పండుగ.ఆ పండుగ వేళ అనుకోని అతిథి తమ చెంతకు వచ్చి నేనున్నాను అని అభయమిస్తే ఆ సమయంలో కలిగే ఆనందం వర్ణాతీతం. సాక్షాత్తు ఇటువంటి ఘటనే సోమ వారం తల్లాడ మండలంలో చోటుచేసుకు ంది.



రైతన్నలు ఆనందంతో పంటలు కోపిస్తున్న వేళ జిల్లా బాస్ తమ పంట పొలాలకు వచ్చి రైతన్నల పడుతున్న కష్టాన్ని తెలుసుకొని రైతన్నలారా నేను మీకేం చేయగలను,ఎలా సాయపడగలను అంటూ తమ సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తల్లాడ మండల కేంద్రంలో పర్యటించి మంగాపురం రోడ్డులో ఉన్న తమ్మిశెట్టి లక్ష్మీనర్సయ్య రైతు పొలంలో జరుగుతున్న వరి పంట కోతలను పరిశీలించి,అక్కడున్న రైతులతో పొలం గట్టుపై కూర్చొని మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. అంతేకా కుండా వరి కోతల మిషన్ పై కూర్చొని వరి కోతలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ధాన్యం పంట విస్తీర్ణం,వస్తున్న దిగుబడి,కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతు ంది,ధాన్యం డబ్బులు సకాలంలో వస్తున్నాయా,రైస్ మిల్లర్ల దగ్గర ఏదైనా కోతలు జరుగు తున్నాయా,అధికారుల స్పందన వంటి వివం ాలను తెలుసు కున్నారు.సాగు నీటి వసతి ఎలా ఉంది,విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నాయా ,గ్రామాలలో త్రాగు నీటి సరఫరా సరిగా జరుగు తుందా వంటి అంశాలను ఆరా తీశారు.ధరణి కి సంబంధించి సమస్యలు ఉన్నాయా అని అడిగి,కలెక్టరేట్ లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని,దరఖాస్తుల సమర్పణ విషయంలో వారి సహకారం తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అవసరమైన వసతులు కల్పిస్తుందని,ప్రైవేట్ కు దీటుగా విద్యా బోధన చేస్తున్నామని,ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసం ఉంచి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి ఎండి.తాజోద్దీన్,వ్యవసాయ విస్తరణ అధికారులు బి.మురళీకృష్ణ ,బి.సాయి కుమార్, జి.శివకుమార్, అధికారులు ఉన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఆలోచించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఇందిరా మహిళా శక్తి యూనిట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**







**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**
స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారవేత్త లుగా ఆలోచన చేసి,యూనిట్లను లాభదాయకం చేయడా నికి చర్చించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం కలెక్టర్,మండల కేంద్రంలో ఇంది రా మహిళా శక్తి క్రింద ఏర్పాటుచేసిన దేవహత్రేయ ఫ్యాన్సీ జనరల్ స్టోర్ ను ప్రారంభించారు.జనరల్ స్టోర్ ప్రోప్రయిటర్ దేవసుధ ని స్టోర్ లో ఏమేం అందుబాటులో ఉంచారు,ఎంత ఋణం తీసుకున్నారు,ఇదివరకు వ్యాపార అనుభవం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రాంతంలో డిమాండ్ ఉన్న వస్తువుల అమ్మకం చేయా లని,వినియోగదారునికి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అంజనాపురం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో కూర్చొని మాట్లాడారు. వెదు రుతో చాటలు,బుట్టలు,చేతి విసనకర్ర,అలంకరణ సామాగ్రి తయారీని పరిశీలించారు.తయారీకి ఖర్చు కంటే తక్కువ ధరకు అమ్మడం గ్రహించి, మధ్యవర్తులు లేకుండా నేరుగా వినియోగదారులకు అమ్మితే లాభం



వస్తుందని,ఇందుకు షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఖమ్మం టిటిడిసి సమీపంలో డ్వాక్రా బజార్ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు,ఇట్టి ఉత్పత్తులను డ్వాక్రా బజార్ లో నేరుగా అమ్ముకుంటే లాభదాయ కంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు .ఖమ్మం బ్రాండ్ ఏర్పాటు చేస్తామని,ఖమ్మం లో ఉత్పత్తులకు మేడ్ ఇన్ ఖమ్మం అని,ఖమ్మం బ్రాండ్ ప్రచారం చేస్తామని కలెక్టర్ అన్నారు.మహిళా శక్తి ద్వారా యూనిట్ల స్థాపనే కాక,స్థాపించిన యూని ట్లు లాభదాయకంగా నడిచేలా ప్రణాళిక చేస్తామన్నారు .మహిళలతో గ్రామాల్లో ఇబ్బందులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు .ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే దరఖాస్తులు స్వీకరించి అర్హులకు అందజేస్తామన్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.పాఠశాలలో అవసరం అయితే టీచర్లను ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎస్.సన్యాసయ్య,తల్లాడ ఎంపిడివో చంద్రమౌళి,డిపిఎం లు దర్గయ్య, శ్రీనివాస్,గ్రామ దీపిక విజయలక్ష్మి, అధికారులు, పాల్గొన్నారు.

## ఖమ్మం నియోజకవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

**ఖమ్మం (సూర్య బ్యూరో)::** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంత్రి పొంగులేటి పీఏ రాఘవరావు తండ్రి రంగారావు దశదిన కర్మ గోపాలపురంలో



జరగ్గా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని కొత్తగూడెంలో జరిగిన ఓ వివాహ వేడుకకు, గొల్లగూడెం రోడ్డులో జరిగిన అన్నప్రాసన కార్యక్రమానికి, బృందావనం గార్డెన్ లో జరిగిన ఓ పుట్టిన రోజు వేడుకలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. వారిని ఆశీర్వదించారు.

## కేంద్ర ప్రభుత్వ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిదాం..జిల్లా కార్యదర్శి వై ప్రకాష్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి నవంబర్25) మండల పరిధిలోని మాదారంలో జరిగిన సమావేశంలో..సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం దేశవ్యాప్త ఆందోళనలు నిరసనలో భాగంగా రేపు2611న ఖమ్మం కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ.. సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయితీ లో ప్రచారం నిర్వహించి గోవింద్ తండా గ్రామ రైతులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వై ప్రకాష్ మాట్లాడుతూ 13 నెలలపాటు సాగిన ఢిల్లీ రైతాంగ కార్మిక ఉద్యమానికి బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగానికి నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను నాలుగు లేబర్ కోడులను రద్దు చేస్తానని ఎం ఎస్ పి పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తానని రైతాంగ సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతాంగ ఉద్యమానికి లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తిరిగి వాటిని ప్రవేశపెడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినాడు అని దీనిని దేశద్రోహ చర్యగా ప్రజలందరూ గుర్తించాలని ఇప్పటికే ప్రభుత్వ రంగ పరిశ్రమలను అంబానీ ఆదానిలకు గౌడ జాతి సంస్థలకు తాకట్టు పెట్టి నియంతగా ఫాసిస్టు చర్యలతో రాజ్యమేలుతూ దేశానికి అన్నం అన్నం పెట్టే భూములను అందులో ఉన్న విలువైన వివిధ రకాల ఖనిజ సంపదలను కార్మికుల సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులుగా మార్చి ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేసి కాంట్రాక్టు కార్మికుల విధానాన్ని తయారుచేసి దేశాన్ని తాకట్టుపెట్ట చూస్తున్నాడని దీనిని సకల జనులందరూ ముక్తకంఠంతో ఖండించి నేడు జరిగే సభకు ఖమ్మంలో జరిగే ధర్నా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బి వీరు వై జానకి గ్రామ రైతులు బర్మావత్ భద్రాజి బాలు వీరు కిట్టు చాంప్ల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు త్వరగా పరిష్కరించాలి

**-ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్‌లు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన కూచి పూడి సన తన ఇల్లు వరదల్లో కొట్టుకొని పోయిందని, తన పేరు సెక ండ్ లిస్టులో సీరియల్ నెంబర్ 81 లో ఉన్నదని, తనకు ఇంతవరకు ఎటువంటి సహాయం రాలేదని, తనకు సాయం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయి గూడెంకు చెందిన కట్ల రమాదేవి తనకు ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ కాన్పు జరిగిందని, బాబుకు బర్త్ సర్టిఫికెట్ జారీ చేయడం లేదని, దీని గురించి చాలా రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నామని బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారి, ఖమ్మంకు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.వేంసూరు మండలం కొత్త చౌడవరం గ్రామానికి చెందిన జి.శ్రీను తనకు దివ్యాంగుల కోటాలో చిన్న ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ, పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.కొణిజర్ల మండల కేంద్రానికి చెందిన కొర్లపాటి ధనమ్మ తనకు ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ పరిశీలించి అవకాశం మేర చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సమస్యలు మండలాల్లోనే పరిష్కారం అవ్వాలి...

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-అధికారులు శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలి... కలెక్టర్

-ప్రజావాణి కి హాజరయ్యే సందర్భంగా సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలి.. కలెక్టర్

-తల్లాడ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి పాల్గొన్న జిల్లా కలెక్టర్








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మండల స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు, మండలాల్లోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, తల్లాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లాడ మండలానికి సంబంధించి కలెక్టరేట్ కు గత ప్రజావాణి లో 19 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 10 దరఖాస్తులు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవని తెలిపారు. దరఖాస్తుల గురించి కలెక్టర్, ఇంచార్జ్ తహసీల్దార్ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో సర్వే ప్రక్రియ పురోగతి పై ఆరా తీశారు. సర్వే తుది దశలో ఉన్నట్లు, డాటా నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. డాటా నమోదు నాణ్యత తో చేయాలని, సంబంధిత ఎన్యుమరేటర్లను డాటా నమోదులో భాగస్వామ్యం చేయసలని ఆయన అన్నారు. నెలాఖరుకు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరా, ఇతర సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సరఫరా శుద్ధీకరణ, నీటి ట్యా%శీ%కులకు మెష్ షెడ్యూల్ ప్రకారం తనిఖీలు చేయాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన చేయాలని, పరిశుభ్రత, సౌకర్యాల పరిశీలన చేయాలని కలెక్టర్ అన్నారు. అధికారులు పిల్లలతో కలిసి భోజనం చేయాలని అన్నారు. స్టోర్స్ లో సరుకుల భద్రత, నాణ్యత పై తనిఖీలు చేయాలన్నారు. చలికాలం వంట చేసేప్పుడు జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని, తాజా కూరగాయలు, తాజా భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. టాయిలెట్స్ ఎన్ని ఉన్నాయి, సరిపోను ఉన్నది, వాటి పరిస్థితి తనిఖీ చేయాలన్నారు. సమాచారం లేకుండా గైర్హాజరు పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. మిడ్ డే మీల్స్, హాస్టళ్ల కు సరఫరా బియ్యం నాణ్యత తనిఖీ చేయాలని, నాణ్యతా లోపాలు ఉంటే తిరస్కరించేలా సంబంధిత అధికారులకు అవగాహన చేయాలన్నారు. కోడిగ్రుడ్ల సైజు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతాపరంగా లేని గ్రుడ్లను తిరస్కరించాలని ఆయన తెలిపారు. మండలంలో పశు సంపద, వ్యాక్సినేషన్, చికిత్స ల విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాల దిగుబడి పెరిగేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో గ్రౌండ్ చేసిన యూనిట్లు, వాటి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. రైతు రుణమాఫీ, రైతు భీమా, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటుచేసుకోవాలని ఆయన అన్నారు. ఒక శాఖల కాకుండా ఒక టీమ్ ల పనిచేయాలని, బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమౌళి, ఇంచార్జ్ తహసీల్దార్ వనజ, వివిధ శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి....

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

-4వ డివిజన్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిం1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమ వారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ లో 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి 43 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిం1 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాటా ్లడుతూ, ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన ప్రతిసారి అన్ని ప్రాంతాల ప్రజల అవసరాల మేరకు పనులు చేస్తున్నామని, ఎటువంటి రాజకీయ వివక్ష లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మనం అనుకున్న అభివృద్ధి పనులు మొత్తం ఒకే రోజు చేయలేమని, ఒక పని తర్వాత మరోకటి అభివృద్ధి నిధులు సర్దుబాటు చేసుకుంటూ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఖమ్మం నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకుని వచ్చి పరిష్కరిస్తానని అన్నారు. మొక్కల పెంపకం వాటి సంరక్షణ, కలెక్టరేట్ వరకు మొక్కలు పెంచి గ్రీనరీగా ఉంచాలని మంత్రి స్పష్టం చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నాలుగో డివిజన్ లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెట్టడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, చాలా మంది గ్రానైట్ ఫ్యాక్టరీలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వారికి ఈ హెల్త్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. రాబోయే నాలుగు సంవత ్సరాల సమయంలో మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నగరం అద్బు ్తంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారని, ఈ పన ులను సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతతో సకాలంలో చేపట్టేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి అలియాస్ అయ్యప్ప రెడ్డి, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజా ప్రతినిధులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. బి. కళావతి బాయి, మునిసిపల్ ఇఇ లు కృష్ణాలాల్, రంజిత్, డిఇ ధరణి కుమార్, ఏఇ యాకూబ్ వలీ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలించిన, డంప్ చేసిన కఠిన చర్యలు



**మధిర టౌన్ ఎస్ఐ ఎన్. సంధ్య**
ఇసుక అక్రమ రవాణా చేసిన, డంప్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎన్ సంధ్య హెచ్చరించారు. సోమ వారం ఉదయం పోలీ స్ సిబ్బంది తో పాటు స్థానికంగా అక్రంగా నిల్వ చేసిన ఇసుక డంపులపై బాడులు చేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సంధ్య మాట్లాడుతూ పట్టణంలో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎవరైనా ఇసుక అక్రమంగా తరలించిన, డంపు చేసిన పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు సమాచార ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

– లబ్ధిదారులకు అందజేసిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో చికిత్స పొం దిన పేదలకు ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. మధిర నియోజకవర్గానికి సంబంధించి చెక్కులు మంజూరు కాగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై..అందజేశారు. మధిర, ముదిగొండ, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని మండలాల నుంచి 25 మందికి మొత్తం రూ. 5 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ.. సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, అంతా ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దేవరపల్లి అనంతరెడ్డి, బోనకల్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు సీతారాములు, మేఘుటి శ్రీనివాస యాదవ్, జూలకంటి సంజీవరెడ్డి, మందడపు శ్రీనివాసరావు, రావులపాటి శ్రీనివాసరావు, ఉదయ్ కుమార్, మైనారిటీ నాయకులు మాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల సామాజిక బాధ్యత అభినందనీయం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ప్రభుత్వ ఆసుపత్రికి యూనియన్ బ్యాంక్ అంబులెన్స్ అందజేత**







**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

సామాజిక బాధ్యతతో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు అంబులెన్స్ అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం యూనియన్ బ్యాంక్ సోషల్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ వారు చాలా మంచి కార్యక్రమం చేపట్టారని కలెక్టర్ అభినందించారు. బ్యాంకుల పట్ల ప్రజలకు ఉన్న వివిధ రకాల భయాలను తొలగించే దిశగా ప్రజల సంక్షేమం కోసం తాము ఉన్నామని చెబుతూ పబ్లిక్ బ్యాంకులు సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బ్యాంకర్ల సహకారంతోనే ప్రభుత్వం రూపొందించే వివిధ పాలసీలు, కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అద్భుతంగా పని చేస్తుందని, వివిధ రకాల వైద్య సేవలు రోగులకు మరింత మెరుగ్గా అందించేందుకు నర్సులు, వైద్యులు బాగా శ్రమ పడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అధికంగా రోగులు వచ్చినప్పటికీ వెనకకు పంపకుండా మంచి సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రత్యేకంగా కలెక్టర్ అభినందించారు. జిల్లా లోని మారుమూల ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు మెరుగైన సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి ఒక అంబులెన్స్ ను విరాళంగా అందించడం ద్వారా సామాజిక భాధ్యతను నిరూపించారని కలెక్టర్ అన్నారు. ప్రజల అత్యవసర వైద్య సేవల కొరకు అంబులెన్సు కోరగా, యూనియన్ బ్యాంక్ వారు త్వరితగతిన స్పందించి అంబులెన్సును అందుబాటులోకి తేవడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ వారు చెప్పట్టిన వివిధ సమాజ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ప్రజాసేవలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ప్రత్యేకంగా అభినందించారు. యూనియన్ బ్యాంక్ ఖమ్మం రీజినల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ హన్మంత రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలను అందించడంలో అంబులెన్సు కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంబులెన్సుని స్వయంగా నడిపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ రావు, ప్రభుత్వ హాస్పిటల్ సూపెరింటెండెంట్ కిరణ్ కుమార్, బ్యాంక్ ఏజీఎమ్ సర్వేశ్, ఏజీఎమ్ సుధాకర్ రావు, డాక్టర్లు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

**-ప్రజాపాలన విజయోత్సవాలలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**







**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా మధిర లో స్థానిక వర్తక సంఘం కళ్యాణ మండపంలో సోమవారం రాత్రి ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ విజయోత్సవాల కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొని, తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పై కళాకారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు, కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి, రైతు రుణ మాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, విద్య, వరిధాన్యం కొనుగోలు, డ్వాక్రా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు రూ 500/- కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకాల గురించి





వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణన సర్వే డేటా ప్రక్రియ సమగ్రంగా నిర్వహించాలి

**-అడిషనల్ కలెక్టర్ శ్రీజ**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

సమగ్ర కుల గణన సర్వే డేటా ప్రక్రియను సమగ్రంగా నిర్వహిం చాలని అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ప్రక్రియను సోమవారం ఆమె పరిశీలించారు. ఎటువంటి తప్పులు లేకుండా డేటాను కంప్యూటరీకరణ చేయాలని సూచించారు. ఈ నెల 30 వ తేదీ నాటికి సర్వే ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎన్యూమరేటర్లు సేకరించిన డేటాను ఆన్ లైన్ చేసే విషయంలో నిర్లక్ష్యం వద్దన్నారు. అధికారులు జవాబుదారీతనంగా పని చేసి ఆన్ లైన్ ప్రక్రియ గడువు తేదీ లోగా పూర్తి చేసేలా కృషి చేయాలని కోరారు. అడిషినల్ కలెక్టర్ వెంట తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడిఓ రురావత్ రమాదేవి, ఎంపీఓ ఎస్వివి శాస్త్రి వున్నారు.

# రోడ్డు ప్రమాదాల వల్ల తమ ప్రాణాలే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు కారకులవుతున్నారు

**: ట్రాఫిక్ ఏసీపీ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సెల్ ఫోన్ డ్రైవింగ్ ద్వారా తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. నగరంలో నిర్వహించిన సోమవారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో సెల్ ఫోన్? డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడుపుతూ పట్టుబడిన 45 వాహనదారులకు జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు ఆనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ...నగరంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో డ్రంక్? అండ్? డ్రైవ్ తరహాలోనే సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని హెచ్చరిస్తున్నా వాహనదారులు సిరియస్ గా తీసుకోవడం లేదని అన్నారు.వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడటం,చాటింగ్ చేయడం, ఒకే చేత్తో డ్రైవింగ్ చేస్తూ అకస్మాత్తుగా స్పీడ్ బ్రేకర్లు, ఎదురుగా ఏదైనా వస్తే వాహనం మీద నియంత్రణ కోల్పోయి అదుపు తప్పి ప్రమాదాలు బారీన పడుతూ.. ఎంతోమంది ప్రాణాలూ పోగొట్టుకుంటున్నారని అన్నారు. అజాగ్రత్తగా ఉంటే ప్రాణం పోతుందని తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాస లేకపోవడంతో పాటు వెనుక నుంచి వచ్చేవారికి ఇబ్బంది కలుగుతుందన్న ఆలోచనా కూడా ఉండదని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు ,ఆర్ ఐ. సాంబశివరావు, ఎస్సైలు రవి, సాగర్, వెంకన్న, రాము పాల్గొన్నారు.

# దీక్షా దివస్ జిల్లా ఇంఛార్జిగా వద్దిరాజు రవిచంద్ర







**కొత్తగూడెం,సూర్య (మెజార్ న్యూస్ )-**

దీక్షా దివస్ ను విజయవంతం చేయడంలో భాగంగా కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో సోమవారం సాయంత్రం పార్టీ ప్రముఖులు, నాయకులు సమావేశమయ్యారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు బీఆర్ఎస్ అధ్యక్షులు కలవ్వకుంట్ల చంద్రశేఖర రావు 2009 నవంబర్ 29వతేదీన ఆమరణ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.ఈ చారిత్రాత్మక రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా నవంబర్ 29వతేదీని దీక్షా దివస్ గా పాటిస్తూ బీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.దీక్షా దివస్ భద్రాద్రి కొత్తగూడెం ఇంఛార్జిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర నియమితులయ్యారు.దీక్షా దివస్ ను విజయవంతం చేయడంలో భాగంగా ఇంఛార్జి ఎంపీ రవిచంద్ర సూచన మేరకు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యతన సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ హరిసింగ్ నాయక్, గ్రంథాలయ సంస్థ జిల్లా ఛైర్మన్ దిండిగల రాజేందర్,కొత్తగూడెం మునిసిపల్ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఊకె అబ్బయ్యకు ఘనంగా ప్రముఖుల నివాళి





**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)-** బూర్గంపాడుకు ఒకసారి, ఇల్లందుకు రెండుసార్లు సిపిఐ టిడిపికి పార్టీ తరపున ఎన్నికై శాసనసభ్యులుగా పని చేసిన స్వర్గీయ మాజీ శాసనసభ్యులు ఊకె అబ్బయ్యకు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. శనివారం హైదరాబాదులో అనారోగ్యంతో మరణించిన ఇల్లందు మాజీ శాసనసభ్యులు ఊకే అబ్బయ్యకు ఆదివారం ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు ఇల్లందు మాజీ జెడ్పిటిసి చంద్ర అరుణ, ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు వెజిటబుల్ జానీ మియా, ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కమల్ కోరి,పత్రే శ్రీనివాస్, భోగా నందకిషోర్, టి ఆర్ఎస్పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాలి పల్లి స్వరూప, అక్తర్, వర్మ, టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మేకల శ్యామ్ మాదిగ, తిప్పారపు ప్రసాద్,బోశాల కిరణ్ మాదిగ, ఎనగంటి సాగర్ మాదిగ, మెంతన ప్రకాష్ మాదిగ,కోట కృష్ణయ్య మాదిగ, మేకల రమేష్ మాదిగ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఊకే అబ్బయ్య ఎంతో సౌమ్యుడు గ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు నియోజకవర్గానికి అనేక సేవలు చేశాడని వారు కొనియాడారు. ముఖ్యంగా ఎస్టీ హక్కుల కోసం నిరంతరం పోరాడరని తెలిపారు. నాడు నేడు ఇల్లందు నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయారని తెలిపారు.

# సిపిఎం పార్టీ మండల కన్వీనర్‌గా కొమరం కాంతారావు

### 8 మందితో కమిటీ ఎన్నిక

### మండల సమస్యలపై పలు తీర్మానాలు

### పోరాటాలు ప్రజల సిద్ధం కావాలి

### మహాసభల విజయవంతం సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు




**కరకగూడెం: సూర్య( మేజర్ న్యూస్ )** సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గా కొమరం కాంతారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పార్టీ మండల మూడో మహాసభలు ఎనిమిది మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కన్వీనర్ గా కొమరం కాంతారావు మండల కమిటీ సభ్యులుగా చర్ప సత్యం, ఊకే నరసింహారావు, బిలపాటి శంకరయ్య, కొమరం మల్లక్క, కనితి రాము, కోవాసి వెంకటేశ్వర్లు, పద్దం బాబురావు లు ఎన్నికయ్యారు

### మండల అభివృద్ధికి సమరశీల పోరాటాలు

### ప్రజా సమస్యలపై తీర్మానాలు ఆమోదించిన మహాసభ

మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రానున్న కాలంలో సమరశీల పోరాటాలు చేయాలని అందుకు ప్రజల్ని సమాయత్తం చేసే దిశగా పార్టీ శ్రేణులు గ్రామస్థాయి వరకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటాలకు రూప కల్పన చేయాలని సిపిఎం మహాసభ పిలుపునిచ్చింది మండల అభివృద్ధి కోసం పలు కీలకమైన ప్రజా సమస్యలపై మహాసభ తీర్మానాల్లో ఆమోదించడం జరిగింది ఈ తీర్మానాల ఆధారంగా భవిష్యత్తు పోరాటాలను నిర్వహించాలని మహాసభ నిర్ణయించింది మండలంలో పోడుభూములు పట్టాలు పొందిన రైతులందరికీ త్రీఫేస్ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలి పెండింగ్లో మిగిలిపోయిన పట్టాలు ఇవ్వాలి కొలూరు పొట్లపల్లి రోడ్డును పునరుద్ధరించాలని చిరుమల్లె బ్రిడ్జికి తక్షణ మరమత్తులు చేపట్టాలని మండల కేంద్రంలో గ్రంథాలయం, ఆర్టీసీ బస్టాండ్, సులబ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలని వట్టి వాగు ప్రాజెక్టు నిర్మాణంతోపాటు పులుసుబొంత ప్రాజెక్టులో ఎక్కువ మంది రైతులకు ఉపయోగపడేలా కాలువలకు కొత్త ప్రతిపాదనలతో నిర్మాణం చేపట్టాలని పిహెచ్ సి మరియు సబ్ సెంటర్లలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని వలస ఆదివాసి గ్రామాలలో రోడ్లు విద్యుత్ లాంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని రైతుబంధు డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలని, రుణమాఫీ కానీ రైతులకు రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని ఈ తీర్మానాల ఆధారంగా మండలంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటాలు చేస్తుందని ఈ పోరాటాలను ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు.

## సి ఎం సహాయనిది, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని గండుగులపల్లి, మొండి వర్రె,నాగుపల్లి శ్రీరాంపురం, నాచారం, తొట్టి పంపు ముద్దులగూడెం,ముష్టిబండ, మందలపల్లి మారప్పగూడెం, మల్కారం, పెద్దగొల్ల గూడెం, పార్కుల గండి, జగ్గారం,లింగాలపల్లి, గ్రామాలలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను లబ్ధిదారులకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే చేపడతామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు రాబోవు రోజులలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ప్రజలకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటామని అన్నారు ఈ క్రమంలోనే ప్రభుత్వం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సన్న బియ్యం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా శివకృష్ణ ఎన్నిక

### ఆటో కార్మికులను ప్రభుత్వం అదుకోవాలి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన 3వ జిల్లా మహాసభ లో భద్రాద్రి కొత్తగూడెం ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శిగా పాపకొల్లు పెద్ద హరిజనవాడకు చెందిన గార్లపాటి శివకృష్ణ ను ఎన్నుకున్నారు.శివకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతొ నష్టపోయి ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఆటో కార్మికుల భృతి,జీవిత బీమా,పెన్షన్ చలానాల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డ ఏర్పాటు చేయాలని కోరారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతొ నష్టపోయిన ఆటో కార్మికులకు అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రస్తావించారని,అదిశగా ఆటో కార్మికులను ఆదుకోవాలని శివకృష్ణ కోరారు.తన పై నమ్మకంతొ ఎంపిక చేసిన జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియచేసారు.

## కంకిపాటి బాబు భౌతిక కాయానికి నివాళులర్పించిన మండల అధ్యక్షులు పులి సైదులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** బాలాజీ నగర్ జిపి సంజయ్ నగర్ కు చెందిన సింగరేణి విశ్రాంతి కార్మికుడు కంకిపాటి బాబు మరణ వార్తను తెలుసుకున్న ఇల్లందు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, న్యూ డెమోక్రసీ ఎంఎల్ పార్టీ నాయకులు బొగ్గారపు సంగయ్యలు ఆదివారం ఆయన భౌతిక కాయం ను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దగ్గరుండి అంతక్రియలను నిర్వహించడంలో సహకారం చేశారు . ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బోగ నంద కిషోర్, గూడ బాబురావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘాజీ, మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మారేపల్లి రవీందర్తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ స్నిపర్ డాక్ తనిఖీ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మండల కేంద్రంలో నార్కోటిక్ స్నిపర్ డాక్ తో సోమవారం తనిఖీ చేపట్టినట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. హనుమతండ, ముత్యాలంపాడు, మూడు తండా, లచ్చ తండా లలో పాత నేరస్తులు, అనుమానితులను నార్కోటిక్ స్నిపర్ డాక్ తో తనిఖీ అతనికి చేయడం జరిగిందన్నారు. గంజాయి కలిగి ఉన్న, సేవించిన ఈ మధ్యకాలంలో చాలామంది జైలు పాలు అయ్యారని అన్నారు. యువతను నిర్వీర్యం చేసే గంజాయిని నిర్మూలించే కార్యక్రమంలో భాగంగా నార్కోటిక్ స్నిపర్ డాక్ తనిఖీ నిర్వహించామని తెలిపారు.

# ఇల్లందు ప్రైవేట్ ఆస్పత్రులలో సర్వే నిర్వహించిన

### పి వై ఎల్,పి ఓ డబ్లు ప్రతినిధి బృందం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** పి ఓ డబ్ల్యు, పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు పట్టణంలోని ప్రజా వైద్యశాల, డాక్టర్ రాజారావు హాస్పిటల్, కల్పనా హాస్పిటల్, మణి హాస్పిటల్ లలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడు అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదల్లపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి లలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనవసరమైన ఆపరేషన్లు అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు. ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పెద ,మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలం అవుతున్నారని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో పివో డబ్ల్యూ జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ధారావత్ దేవా పాల్గొన్నారు.

# నేడు గండగులపల్లి రైతు వేదికలో రైతులకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్. ఏఓ.. చంద్రశేఖర్ రెడ్డి



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని నాగుపల్లి సెక్టార్ గండుగులపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ప్రొఫెసర్లు రైతులకు పలు పంటల సమస్యలపై పరిష్కారం చూపుతారని మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ వ్యవసాయంలో డ్రోన్ల వాడకం వాటి విధానం గురించి ప్రొఫెసర్లు టెలికాన్ఫరెన్స్ ద్వారా రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ దిశలోనే రైతులు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సంతోష్ ట్రోఫీకి ఎంపికైన బాణోత్ చంద్ర శేఖర్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తృతీయ సంవత్సరం చదువుతున్న బానోత్ చంద్రశేఖర్ జాతీయ స్థాయి ఫుట్బాల్ సంతోష్ ట్రోఫీకి ఎంపికైనారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య చంద్రశేఖర్ ను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడా రంగాల్లో కూడా తమ ప్రతిభాపాటవాన్ని చాటుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో విద్యార్థులు కళాశాలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కన్వీనర్ జి శేఖర్ ఎకనామిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శనీయుడు అంబేద్కర్

### బిఆర్ అంబేద్కర్ నాటక ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )–** భారతదేశ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొత్తగూడెం శాసనసభ్యులు కూననేని సాంబశివరావు అన్నారు. ఆదివారం నాడు హైదరాబాదు నుండి వచ్చిన అభ్యుదయ ఆర్ట్స్ బృందం కళాకారులు ప్రదర్శించిన ,"సంఘం శరణం గచ్ఛామి " అనే నాటకాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనమనేని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అఖిలభారత ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంస్థ, మరియు సింగరేణి యాజమాన్యం సమర్పణలో స్థానిక అంబేద్కర్ సెంటర్ కేఎల్ఆర్ రోడ్ లో నాటక ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని అగ్రవర్ణాల వివక్షతను ఎదిరించి గొప్ప మేధావిగా ఎదిగి లండన్ లోని పేరుగాంచిన యూనివర్సిటీలో చదివి మన దేశానికి న్యాయశాఖ మంత్రి గా , రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడిగా, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించడంలో అంబేద్కర్ పాత్ర ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు చేర్చి ఉండకపోతే నేడు ప్రధానంగా ఎస్సీ ,ఎస్టీ వర్గాలు దేశ అన్ని రంగాలలో పాల్గొనే అవకాశం లేకుండా ఉండేదన్నారు. అలాంటి మహానుభావుని జీవిత చరిత్రను కథాంశంగా చేసుకొని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాదు వారు ప్రదర్శించిన సంఘం శరణం గచ్ఛామి నాటకంలో పాల్గొన్న కళాకారులు అందరిని ఆయన అభినందించారు. కాల్వ దేవదాస్ అధ్యక్షతన జరిగిన సభ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షులు కొత్తవాల శ్రీనివాస్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి అబురాం, కాలువ భాస్కరరావు ,కాల్వ ప్రకాష్, దండోరా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాకర్లలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం





### ప్రారంభించిన సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** జూలూరుపాడు సహకార పరపతి సంఘ పరిధిలోని కాకర్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సొసైటీ చైర్మన్ చీములపాటి బిక్షం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.అనంతరం బిక్షం మాట్లాడుతూ రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన పంటలను తీసుకు వచ్చి విక్రయించాలని తెలిపారు.ప్రభుత్వం సన్న రకం వడ్ల కు 2320 రూపాయల మద్దతు ధర ను చెల్లెస్తూ,అదనంగా రూ 500 బోనస్ ఇస్తుందన్నారు.దొడ్డు వడ్ల కు 2300 రూపాయలు చెల్లిస్తుందన్నారు.రైతులు వరి కల్లాలో 17 శాతం తేమ ఉండే విదంగా బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,అలాగే ఆధార్ కార్డు,బ్యాంక్ ఖాతా పుస్తకం,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రాంమూర్తి,సొసైటీ కార్యాలయ సెక్రటరీ రమణారావు,ఎఈఓ సరిత,సోసైటీ కార్యాలయ సిబ్బంది,మాలోత్ మంగీలాల్ నాయక్,మెంతుల కృష్ణ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి

### కార్పొరేట్,ప్రైవేటు హాస్పిటళ్ల దోపిడిని అరికట్టాలి

### గోడ పత్రిక ఆవిష్కరించిన పివైఎల్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని,ప్రైవేటు హాస్పిటల్స్ లో కార్పొరేట్ హాస్పిటళ్ల లో దోపిడిని అరికట్టాలని ప్రగతి మహిళా సంఘం,ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో గోడ ప్రతులను ఆవిష్కరణ చేసారు.మండలంల పరిధిలోని అన్నారుపాడు గ్రామంలో సోమవారం గోడపత్రికలను ఆవిష్కరించిన అనంతరం ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్ )కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి బానోత్ జగదీష్ మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ లో సామాన్య ప్రజల నుంచి ఫీజుల దోపిడీని అరికట్టాలని అన్నారు.టెస్టులు మందుల పేరుతో ఇష్టారాజ్యంగా డబ్బుల వసూళ్లను నియంత్రించాలని,టెస్టుల ధరల సూచిక బోర్డులపై ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనవసరమైన ఆపరేషన్లను,టెస్టులను చేయడాన్ని నియంత్రించాలని,మెడికల్ మాయాజాలన్నీ అరికట్టాలని అన్నారు.రోగులను ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటలకు తరలించే పిఆర్ఓ సిస్టంను అరికట్టాలని,ప్రైవేటు డయాగ్నొస్టిక్ సెంటర్ లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ హాస్పటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్,నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ పోస్టులు భర్తీ చేయాలని,అన్ని రకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలన్నారు.రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని,జిల్లా హాస్పటళ్ళని ఆధునిక వైద్య పరికరాలతో,సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలు అందించాలని,ప్రాథమిక ఏరియా హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని, ప్రభుత్వాసుపత్రులలో మౌలిక వసతులు కల్పించాలని,మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసి వైద్య సేవలు మెరుగుపరచాలని జగదీష్ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బాదావత్ కళ్యాణ్,భూక్య చందు,బానోత్ వీరన్న,భానోత్ చందు,నునావత్ దిలీప్,గుగులోత్ సేవ,చందు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అభివృద్ధిలో కీలకమైన కళ చిత్రలేఖన – రుక్మాంగాధర్ బండారి





### కూలీ లైన్ ఉన్నత పాఠశాలలో చిత్ర లేఖన పోటీలు

### విజేతలకు సర్టిఫికెట్లను అందచేసిన కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి , సిడిపిఓ విజయ్ కుమారి

**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** బాలల దినోత్సవం సందర్భంగా ఐసిడిఎస్ పరిధిలో జరిగిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు 35 వార్డ్ లోని ప్రభుత్వ కూలీ లైన్ పాఠశాలలో నిర్వహించారు. ఈ చిత్ర లేఖన పోటీలో ప్రథమ ద్వితీయ విజేతలకు సర్టిఫికెట్లను సోమవారం స్థానిక కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి , సిడిపిఓ విజయ్ కుమారి అందజేశారు. తదనంతరం బండారి మాట్లాడుతూ బావ వ్యక్తీకరణ, మానవ చరిత్ర, సంప్రదాయాలు, జీవనశైలి ,వ్యవస్థ ఇలా దేనినైనా ఆవిష్కరించ కలిగే చిత్రలేఖనం మానవ అభివృద్ధిలో కీలకమైన కళ చిత్రలేఖన అని బండారి తెలిపారు.విద్యార్థులలో సృజనాత్మకను పెంపొంది నందుకు చిత్రలేఖన పోటీలు ధోహద పడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బండారి సీ డిపి ఓ విజయ్ కుమారి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ మరియు అంగన్వా టీచర్ సుభద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తీకమాస ప్రత్యేక పూజలు

### దీపారాధన,ఆలయాల్లో అన్నప్రాసాద కార్యక్రమాలు



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని దేవాలయాల్లో కార్తీకమాస చివరి సోమవారం సందర్భంగా ఆలయాల్లో మహిళలు దీపారాధన ను చేసారు.కాకర్ల గ్రామంలోని పాలగుట్టపై రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయం,పాపకొల్లు ఉమా సోమలింగేశ్వరాలయాల్లో కార్తీక పౌర్ణమి చివరి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేణుగోపాల స్వామి ఆలయంలో మహిళలు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించారు.వెంగన్నపాలెం గ్రామంలో భక్తాంజనేయ స్వామి ఆలయంలో కమిటీ సభ్యులు యువత ఆధ్వర్యంలో మహాన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు టీషర్ట్లు పంపిణి





**బూర్గంపాడు ,సూర్య (మేజర్ న్యూస్ ) –** బూర్గంపాడు మండలం గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న 150 మంది విద్యార్థులకు కొత్తగూడెం శ్రీనగర్ కాలనీ వాస్తవ్యులు అక్రమ్ హుస్సేన్ ఆర్థిక సహాయంతో సోమవారం పాఠశాల ఆవరణలో బ్యాగ్స్, టీషర్టు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజావత్ మోహన్ లాల్, ఉపాధ్యాయులు రమేష్, రూప్లా, సీతారాం, హరిలాల్, శంకర్, పాఠశాల హెల్త్ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని బోడు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసి ఇటీవల రాష్ట్ర డిజిపి గారి చేతుల మీదుగా రివార్డులు అందుకున్న అధికారులను అభినందించారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా అభినందించారని,2023 సంవత్సరంలో ప్రభుత్వం నిషేధిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ భద్రాచలం పోలీస్ స్టేషన్లో పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. క్రమశిక్షణ,నిబద్ధతతో పోలిస్ శాఖలో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌కు హాజరైన డిన్ ఫ్యాకల్టీ ఫార్మసీ ఆచార్య గాదె సమ్మయ్య







### మీ అమూల్యమైన ఫార్మసిస్టు సర్టిఫికెట్ ను వ్యాపారస్తులకు ఇవ్వద్దు



**సుజాతనగర్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కొత్తగూడెం భద్రాద్రి డిస్ట్రిక్ట్ 2024–25 విద్యా సంవత్సరంలో కొత్తగా వచ్చిన బి.ఫార్మసీ , ఫార్మ్. డీ కోసం "ఓరియెంటేషన్ ప్రోగ్రామ్" నిర్వహించింది. ప్రొఫెసర్ డా. గాదె సమ్మయ్య, డీన్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసి కాకతీయ యూనివర్సిటీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బి.ఫార్మసీ ఫార్మ్ డి కోర్సు పూర్తి చేసిన తర్వాత వివిధ అవకాశాలు , కెరీర్ ఎంపికలపై ఆయన హైలైట్ చేశారు. ఆచార్య సమ్మయ్య, డాక్టర్ బొంత విజయ్ కుమార్ లు డాక్టర్ చిరంజీవి ప్రిన్సిపాల్ రచించినటువంటి మైక్రో బయాలజీ , పాతో ఫిజియాలజీ అనే పుస్తకమును ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ఫార్మసీ సేవలు భారతదేశానికి తప్పనిసరి అని,ఎంతో అవసరం అని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు.బీఫార్మసీ, ఎం. ఫార్మసీ ,ఫామ్. డి విద్యార్థుల విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ,రెగ్యులేటరీ అఫైర్స్, ఫార్మకో విజిలెన్స్ ,డ్రగ్ ఇన్స్పెక్టర్ ,మ్యానుఫ్యాక్చర్ కెమిస్ట్ గా, మెడికల్ కోడింగ్ లో , ఫార్మకో విజిలెన్స్ కెమిస్ట్ గా, అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఫార్మసీ వృత్తి యొక్క ప్రాముఖ్యత , పరిధిని, మాదకద్రవ్యాల దుర్వినియోగ సమస్యలు , సర్టిఫికేట్ అద్దెకు సంబంధించిన అంశాలను వివరించారు . పాఠ్యాంశాల్లోని వారి భావన ఆధారిత అభ్యాస ప్రక్రియపై అతను విద్యార్థులను ప్రేరేపించి, ప్రోత్సహించారు. అతను విద్యార్థులు , తల్లిదండ్రులతో కూడా సంభాషించడంతో సెషన్ ఉల్లాసంగా మారింది. సముచిత గౌరవంతో ముఖ్య అతిథిని అపారమైన మర్యాదలతో సత్కరించారు. విద్యార్థులు మానసిక ధైర్యం కలిగి చదువును ఆధారం చేసుకొని జీవించాలన్నారు . విద్యార్థులు చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి తల్లిదండ్రులను, గురువులను గౌరవించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా విధానాన్ని ,బుద్ధుని యొక్క ప్రవచనాలను అనుకరించి మంచి సమాజం కోసం పాటుపడాలని కోరారు . అనంతరం హరితహారం కార్యక్రమంలో డాక్టర్ బొంత విజయ్ కుమార్ ,ఆచార్య సమ్మయ్య పాల్గొని విద్యార్థిని అధ్యాపకులతో పాటు మొక్కలు నాటారు . మరొక అతిథిగా డాక్టర్ బొంత విజయకుమార్ పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సాఫ్ట్వేర్ స్కిల్స్ సాస్ సాబ్ లాంటి ప్రోగ్రామ్స్ పట్ల అవగాహన ఉండాలని సూచించారు వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలుపెంచాలి




**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** సింగరేణి ప్రభుత్వ రంగ పరిశ్రమలో పనిచేస్తున్న 30 వేలమంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పని కనీస సౌకర్యాలు కల్పించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టీయుసిఐ (అనుబంధం) రాష్ట్ర కమిటీ సమావేశం కొత్తగూడెం టియుసిఐ ఆఫీసులో జరిగింది.ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు షేక్ యాకుబ్ షావలి తోకల రమేష్, పాల్గొని మాట్లాడుతూలి సింగరేణిలో వేలకోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయన్నారు.ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంపుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు హామీ ఇచ్చి సంవత్సరం కావస్తుందన్నారు. కానీ కార్మికుల జీతాలు పెంచకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు ఈకార్మికుల జీతాలు పెంచితే గవర్నమెంట్ బడ్జెట్ సపోర్ట్ అవసరం లేదన్నారు. కేవలం మాట సహాయమే అని గుర్తుచేశారు. సమానపనికి సమాన వేతనం, లేదా హెచ్పిసి, వేతనం 22 జీవో కి గెజిట్ ఏదో ఒకటి అమలు చేయాలన్నారు.సింగరేణిలో డ్యూటీకి రాకపోతే ఆప్ సెంట్ గా పరిగణించాలి కానీ పెనాల్టీలు వేసి ముక్కు పిండి కార్మికుల జీతాల నుండి కట్ చేస్తున్నారని ఇదిదుర్మార్గపు చర్యఅన్నారు. వెంటనే పెనాల్టీలను రద్దు చేయాలన్నారు. బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించాలన్నారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనాలు, సీఎంపిఎఫ్ వైద్యం తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలన్నారు.

# యాదవ వనసమారాదన కార్యక్రమంను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

## –డీసీసీబీ డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమం లో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపపారు. సోమవారం నాడు అఖిలభారత మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడు తూ, కేవలం మూడు రోజుల సమయంలోనే ఈ కార్యక్రమం నిర్ణయం తీసుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అయినా కూడా అఖిల భారత యాదవ మహాసభ పిలుపుమేరకు వేలాదిగా కుటుంబాలతో సహా పాల్గొనడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ తో పాటు కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొని వారి ప్రసంగాలతో యాదవు లకు, కురుమ లకు రాజకీయ చైతన్యం కలగాలని, స్ఫూర్తినింపడం చాలా సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య,పొదిలి సతీష్, బండారు ప్రభాకర్, పొదిలి ఆదినారాయణ, తెల్లబోయిన రమణ చేతుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి..

## –ఐకేపీ వీవోఏ జిల్లా జేఏసీ ఎన్నిక..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్25) మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్ధికంగా బలోపేతం చేయటం,వారి చ్కెతన్యం చేయటంలో ముఖ్యభూమిక పోషిస్తున్న వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని వీవోఏల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. వీవోఏల జేఏసీ సమావేశం సోమవారం ఖమ్మంలో జరిగింది.ఈసమావేశంలో జేఏసీ నూతన కమిటీ ఎన్నుకు న్నారు. కమిటీ అధ్యక్షురాలిగా ఏన్కూర్ మండలానికి చెందిన మణి, కార్యదర్శిగా కారేపల్లి మండలానికి చెందిన బానోత్ రాంబాబు,కోశాధి కారిగా కామేపల్లి మండలానికి చెందిన ఏ.మాన్‌సింగ్, ఉపాధ్యక్షులుగా రఘునాధపాలెం మండలానికి చెందిన రామారావు, సహాయ కార్యద ర్శిగా ఎర్రుపాలెం మండలానికి చెందిన కే.హేమలత ను ఎన్నుకున్నారు. వీవోఏలపై పని భారం పెరుగుతుందని దానికి అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని, వీవోఏలపై స్థానిక సీసీ,ఏపీఎం ల వేధింపులు ఆపాలని,సింగరేణి మండలంలో జీవో నెం.58కి విరుద్ధంగా తొలగించిన ఇద్దరు వీవోఏ లను విధులలోకి చేర్చుకోవాలని సమావేశంలో తీర్మాని ంచారు.జేఏసీ ఆధ్వర్యంలో వీవోఏ సమస్యలపై పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు నూతన కమిటీ పేర్కొంది.

# సుఖదేవ్ ప్రాథమిక పాఠశాలకు బ్యాగుల వితరణ..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్25)మండల పరిధిలోని పోలంపల్లి గ్రామం గేట్ తండా పాఠశాలలో చదువుకున్న సుకుదేవ్ ఎంతో కష్టపడి చదివిన చదువుకు, విలువలు చేసిన వ్యక్తిగా, కష్టనష్టాలు అనుభవించిన కష్టన ష్టాలను గురించి తెలిసిన వ్యక్తిగా,పేద కుటుంబంలో పట్టుదలతో ఎంతో కష్టపడి చదువుకొని ప్రపంచ దేశాల్లో ఉన్నత స్థానానికి ఎదగాలని పట్టుదలతో తల్లిదండ్రులకు కుటుంబానికి అండగా నిలుస్తున్న ఒక పేద విద్యార్థి నేడు ఉద్యోగరీత్యా జపాన్లో ఉద్యోగం చేస్తున్న గుగులో తేజ నాయక్ కుమారుడు సుక్ దేవ్ తన పాఠశాల పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. తను చదువుకున్న పాఠశాలలోనే ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థి విద్యార్థులకు తనకు తోచిన విధంగా పిఎస్ పోలంపల్లి పాఠశాలలో బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు సుకు దేవ్ నాయక్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు చుట్టుపక్కల గ్రామస్తులు ఉపాధ్యాయులు సిబ్బ ంది స్నేహితుడు అభినందనలు తెలిపి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరి కొయ్యలు కాల్చవద్దు అవగాహన కల్పించడంలో రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏవో, ఏఈఓ లు





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 25 :**

మండల పరిధిలోని రైతు వేదికలు 7 క్లస్టర్ భవనాల పరిధిలో ఉన్న రైతులకు వరి కొయ్యలు కాల్చడం వలన నష్టాలు, కాల్చకపోవడం వల న లాభాలు పట్ల రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ ఏవో, ఏఈఓ లు అవగాహన కల్పించక పోవడం వలన రైతులు మండల పరిధిలోని వాచ్య తండ, లింగాల ,చంద్రు పట్ల ,పేరువంచ, బత్తులపల్లి ,చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, తదితర క్లస్టర్ భవనాల పరిధిలో రైతులు అవగాహన లోపంతో వరి దుబ్బులు కాల్చుతున్నారు. వరి దుబ్బులు కాల్చకుండా దమ్ములో దున్నటం వలన అనేక లాభాలు ఉన్నాయని అధికారులు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వలన నిప్పుతో రైతులు కాల్చుతున్నారు. కొందరు రైతులు దాని వలన, కాల్చడం వలన నష్టాలు ఉన్నాయని తెలియదని కాల్చకపోవడం వలన లాభాలు ఉన్నాయని తెలియదని రైతులు పేర్కొంటున్నారు .ఈ విషయమై ఏవో, ఏఈఓ లకు చరవాణి ద్వార సమాచారం సమాధానం ఇచ్చే నాధుడే లేక పాయె అని పలు గ్రామాలు రైతులు వాపోతున్నారు .

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటా సర్వే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుంది- బండారు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటి ంటా సర్వేలో భాగంగా రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన మాము నూరు మాజీ సర్పంచ్ బండారు నరసింహారావు ఇంటి వద్ద ఎన్యూమనేటర్స్ విజయలక్ష్మి నాగమణి డోర్ టు డోర్ లో భాగంగా సర్వే డేటాను సోమవారం నమోదు చేస్తూ బం డా. నరసరావు కుటు ంబ సభ్యుల వివరాలు పొందుపరిచారు. ఈ సం దర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ బం డారు నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటా సర్వే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.

# ప్రజాపాలన విజయాలపై కళాజాత..

## –ఆట పాటలతో అలరించిన కళాకారులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్25) మండలంలోని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోమ వారం సింగరేణిలోని భాగ్యనగర్‌తండా,బాజుమల్లాయిగూడెం, చీమల పాడు గ్రామాల్లో జిలా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు.తెలంగాణ సాంస్కృతిక సారధి చాపలమడుగు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కళాకారులు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమల్కుట ఆట పాటలతో అలరింరించారు.గ్రామ కూడళ్లలో డప్పుదరువుతో ప్రజలను సమీకరించి ప్రజాసంక్షేమ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో టీం లీడర్ చాపలమడుగు కోటేశ్వరరావు, కళాకారులు మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్,మేడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య భౌతిక గాయాన్ని సందర్శించి నివాళి అర్పించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం అర్బన్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావు సోమవారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య భౌతిక గాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు

# చిరుకాల మిత్రుని కలుసుకున్న మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సోమవారం నాడు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు , మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి ఖమ్మం పర్యటనలో భాగంగా వారి చిరుకాల మిత్రుడు పందిళ్లపల్లి వెంకటేశ్వర్లు స్వగృహం శ్రీరాంనగర్ రోడ్ నెంబర్ 7 కు వచ్చి తేనెటీ ఆతిథ్యం స్వీకరించి ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు . అనంతరం శాలవతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పందిళ్లపల్లి శరణ్య , బిఆర్ఎస్ నాయకులు దాసరి నాగయ్య , అంకన బోయిన ముత్తయ్య , కృష్ణమూర్తి , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## కలకోట నుండి మోటమర్రి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

### -ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను కోరిన సిపిఐ నాయకులు




బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
కలకోట నుంచి మోటమర్రి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజావాణిలో ప్రత్యేక అధికారులను సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు సోమవారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలకోట నుంచి రాయన్నపేట రోడ్డు వరకు కొంత మాత్రమే బాగున్నప్పటికీ, రాయన్నపేట నుంచి మోటమర్రి వరకు రోడ్డు మాత్రం అత్యంత ప్రమాదకరంగా మారిదని అన్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రోడ్డు మొత్తం ఎగుడుదిగుడుగా, పెద్దపెద్ద గుంతల పడి ప్రమాదకరంగా తయారై, నిత్యం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జెసిబి ద్వారా ఎగుడు దిగుడుగా ఉన్న రోడ్డును, పెద్దపెద్ద గుంతలను చదును చేశారని, అయినప్పటికీ రైల్వే పనుల్లో భాగంగా భారీ వాహనాలు తిరిగి మరల గుంతలు ఏర్పడ్డాయని అన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, ప్రజావాణి ప్రత్యేక అధికారులు దృష్టి సారించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ప్రజావాణిలో కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు మోటమర్రి విద్యా కమిటీ మాజీ చైర్మన్ వంగాల శ్రీనివాసరావు, వంగాల బిక్షాలు, తాటికొండ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సభ్యత్వం నమోదు ప్రక్రియ



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:- స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం నందు సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్విరామంగా కొనసాగుతున్నది. అర్హులైన జర్నలిస్టులకు సీనియార్టీ ప్రకారం గుర్తించిన విధంగా సభ్యత నమోదు జారీ చేయబడుతున్నది. సోమవారం ఉదయం నుంచి ఖమ్మం ప్రెస్ క్లబ్ నందు వివిధ పత్రికలు, టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టు సోదరులు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి సాంబశివరావు సమక్షంలో సభ్యత్వాలు స్వీకరించారు. సొసైటీ డైరెక్టర్ బత్తుల వాసు ఇతర జర్నలిస్ట్ సోదరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం

### - దాతృత్వం చాటుకున్న లక్కినేని కృష్ణ



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 25 : మండల పరిధి కిష్టయ్య బంజరు గ్రామానికి చెందిన నిరుపేద భూక్యా భీఖ్యా కు ఇటీవల రెండు కిడ్నీలు కోల్పోయి ఏమి చేయలేో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టా డుతూ ఉన్న విషయాన్ని గమనించిన అదే గ్రామానికి చెందిన సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల ప్రధాన అనుచరులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు భీఖ్యా నివాస గృహం కి వెళ్ళి అతని స్థితిగతులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ దృష్టికి ఇట్టి విషయాన్ని పసుపులేటి శ్రీనివాసరావు తీసుకువెళ్లగా వెనువెంటనే స్పందించిన లక్కినేని కృష్ణ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏనుగు సత్యంబాబు, విశ్వబ్రాహ్మణ కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి పుల్లాచారి,రాజబోయిన శ్రీనివాసరావు, ప్రముఖ దర్జీ (టైలర్) బైర్ల కాంతారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోట సుబ్బారావు, కలసి భీఖ్యా కు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు,కిష్టయ్య బంజరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, కిష్టయ్య బంజరు గ్రామపంచాయతీ పరిధిలో గల విశ్వబ్రాహ్మణ కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి పుల్లా చారి, రాజబోయిన శ్రీనివాసరావు ప్రముఖ దర్జీ (టైలర్) బైర్ల కాంతారావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోట సుబ్బారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ పంచాయతీ ఉద్యోగుల రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఎండి ఫజల్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్
తెలంగాణ పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం(టీ పి పి ఎస్ ఎ ) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామ పంచాయతీకి చెందిన మహమ్మద్ ఫజల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఫజల్ ఎన్నికకు సహకరించిన టీపీఎస్ఎ ఖమ్మం జిల్లా కమిటీకి మరియు కామేపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు.

## కాల్చడంతో అనర్థాలు అనేకం

### - పంట నేలలకు, పర్యావరణానికి నష్టం

### - రైతాంగానికి వ్యవసాయ శాఖ సూచనలు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
వరి, పత్తి పంటల కోత అనంతరం పంట అవశేషాలను రైతులు కాల్చడం మూలంగా పంట నేలలకు, పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పంట అవశేషాలు తగలబెట్టడం వలన కలిగే అనర్థాలను గ్రామాల వారిగా రైతాంగానికి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. పెనుబల్లి మండలంలో సుమారు 23,000 వేలు ఎకరాలలో వరి, 2,210 ఎకరాలలో పత్తి పంటలు సాగు సాగుతుం దని వ్యవసాయ శాఖ తెలిపింది. ఈ పంటల కోతల అనంతరం విలువైన పంట అవశేషాలను తగలబెడుతూ భూములు నిస్సారం చేసుకుంటూ వాతావరణ కాలుష్యానికి కారణం అవుతుందని తెలిపారు.



**తగల పెట్టడం వల్ల కలిగే అనర్థాలు**

ఒక హెక్టార్లో పండించిన వరి పంటలో 6నుండి, 7.5 టన్నులు, పత్తి నుండి 3 టన్నుల అవశేషాలు ఉత్పత్తి అవుతాయని తెలిపారు. వరి కోత యంత్రం ద్వారా కోసినప్పుడు భూమికి దగ్గరగా ఒక అడుగు ఎత్తున మిగిలిపోతుంది. వరి కోత యంత్రాలతో పాటు ప్యాడి బేలర్ యంత్రాన్ని వినియోగించడం వలన గడ్డిని చుట్టి పశువులు మేతగా ఉపయోగించుకోవచ్చు. భూమి దగ్గరగా కోస్తే కాండం తొలుచు పురుగు వ్యాప్తిని తగ్గించవచ్చు. గడ్డిని కుళ్లింప చేసి భూమికి సత్తవగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వలన 5.5 కిలోల నత్రజని, మూడు కిలోల భాస్వరం, 25కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కర్బనం కోల్పోవడం జరుగుతుంది. వరిగడ్డి కాల్చడంతో 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్,1460 కిలోల కార్బన్డయాక్సైడ్,199 కిలోల బూడిద, 2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వంటి విష వాయువులు గాలిలో కలిసి వాయు కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. అలాగే ఊపిరితిత్తుల వ్యాధులను కలిగించే కాలుష్య కారకాలను గాలిలో విడుదల చేస్తాయని భూమిలోని సూక్ష్మజీవ సంపద చనిపోతుందని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

**పరిష్కారం**

పంట కోత అనంతరం అవశేషాను రోటవేటర్ సహాయంతో భూముల్లో కలయదున్ని నేలలో కుళ్లింప చేయడానికి 50 కేజీల సూపర్ ఫాస్పేట్ పంట అవశేషాలలోని బయోమాస్ ను భూమిలోనే ఇంకింప చేయాలి. దీనివలన రైతులకు మేలు చేసే అనేక జీవ సంపద పెరుగుట వలన భూమిలోని విలువైన పోషకాలు లభిస్తాయి. మొక్కకు పోషకాలు అందించడం ద్వారా ఎరువులు మీద పెట్టే ఖర్చు తగ్గించవచ్చు. నేలలో సారవంతం పెంచే సేంద్రియ కర్బనం పెరుగు తుంది. హ్యాపీ సీడర్ ద్వారా పంటలను విత్తుకోవడం వలన పంట అవశేషాలు భూమిలో పంట మొలక శాతం దెబ్బ తినకుండా ఉంట ంది. పంట కోత అనంతరం దున్నకుండ జీరో టిలేజ్ పద్ధతిలో మొక్కజొన్న పంట సాగు చేసి పంట మార్పిడి పద్ధతిని అనుసరించవచ్చు.

**పత్తి పంట అవశేషాల నిర్వహణ**

ఒక హెక్టార్ పత్తి పంట నుండి సుమారుగా రెండు టన్నుల అవశేషాలు ఉత్పత్తి అవుతుంది. ఈ అవశేషాలను కాలిస్తే 20 కేజీల నత్రజని, 1.6 భాస్వరం, 12 కేజీల పొటాష్ భూమికి అందకుండా వృధా అవుతుంది. అవశేషాలను భూమిలో కలియ దున్ని భూమి సారవంతాన్ని కాపాడుకోవాలి. అవశేషాలు తగలబెట్టడం వలన భూమి యొక్క ఉష్ణోగ్రత పెరిగి భూమి సారవంతతను పెంచే అనేక రకాల సూక్ష్మ సంపద నశించి భూమి సారవంతానికి విఘాతం కలిగి సేంద్రియ కర్బన పదార్థాలు తగ్గిపోతాయి. పంట అవశేషాలు తగలబెట్టడం వలన అనేక రకాల నష్టాలు ఉన్నాయని, రైతాంగం వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ పరిష్కారాలను అవగాహనతో పాటించి పొలాల నేల ఆరోగ్యంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి అధిక లాభాలు ఆర్జించాలని వ్యవసాయ అధికారులు రైతులకు వివరిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వరైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్

## -కార్యాలయాలు వద్ద నిరసనలు జయప్రదం చేయండి

### -రైతు, కార్మిక సదస్సు పిలుపు

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతులు, కార్మికుల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చ, ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ ప్లాట్ ఫామ్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో రైతులు కార్మికులు నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో సోమవారం జరిగిన రైతు, కార్మిక సంఘాల సదస్సు పిలుపునిచ్చింది.సదస్సు లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు, ఎఐటియుసి నాయకులు యమాల గోపాల రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం ను కార్పొరే టీకరణ దిశగా నడుపుతుంది అని అన్నారు, ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు, మరోవైపు కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లు అమలు చేసి హక్కులను



హరించారని రైతు, కార్మిక ఐక్య పోరాటం లో భాగంగా నవంబర్ 26 న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో రైతులు వ్యవసాయ కార్మికులు, కార్మికులు నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని, ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింత నిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు,అనుమోలు రామారావు, ఎఐటియుసి నాయకులు గారపాటి అశోక్, మిట్టపల్లి, రాఘవరావు, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు యల్లదండి బాబు, కౌలు రైతుల సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# అవి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావు... మా పాలిట యమపాశాలు

## - మండల ప్రజావాణిలో లబ్ధిదారుల ఆవేదన





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

అవి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కావు మా పాలిట యమపాశాలు అని లబ్ధిదారులు అధికారుల ముందు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఏదో ఒక రోజు స్లాబ్ పెచ్చులు ఊడి మీద పడుతున్నాయని, ఆ ఇళ్ల ల్లో తాము నివాసం ఉండలేమంటూ వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి తమ ప్రాణాలు కాపాడాలని మండల ప్రజావాణిలో అధికారులను వేడుకొన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రజావాణి అధికారులకు సోమవారం అందజేశారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం 20 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించి అత్యంత నిరుపేదలకు పంపిణీ చేసింది. దాదాపు ఈ 20 ఇళ్లల్లో ఉంటున్న లబ్ధిదారులకు మరో ఇళ్ల స్థలం కూడా లేదు. ఆనాడు ఈ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేస్తే ఎంతో ఆనందం పడ్డామని కానీ ఆ ఆనందం ఎన్నో నెలలు కూడా నిలవలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లల్లోకి వెళ్లిన కొద్ది రోజులకే స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడుతున్నాయని, గోడల మొత్తం పగుళ్లు ఇచ్చి ప్రమాదకరంగా మారుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. ఈ విషయాన్ని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని లబ్ధిదారులు తెలిపారు. దీంతో సిపిఎం నాయకులు లబ్ధిదారులకు అండగా రంగంలోకి దిగారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు మండల కేంద్రంలో రైతు వేదిక నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి తదితర అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇల్లు మొత్తం నాసిరకంగా నిర్మించారని ఏ ఒక్క ఇల్లు గోడ కూడా పగుళ్లు ఇవ్వకుండా లేవని, ప్రతిరోజు ఏదో ఒక ఇంటి నుంచి స్లాబు పెచ్చులు ఊడి మీద పడిపోతున్నాయని, ఆ ఇళ్లల్లో తాము నిత్యం భయంతో మరో గత్యంతరం లేక ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని నివాసం ఉంటున్నామని అధికారులకు మొరపెట్టుకున్నారు. ఇటీవల ఓ ఇంట్లో స్లాబ్ పెచ్చు ఊడి మీద పడటంతో ఓ మహిళ స్వల్పంగా గాయాలు గాయపడ్డదని వివరిం చారు. లబ్ధిదారులు తమ ఆవేద నను, బాధలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ రావినూతల మాజీ సర్పంచ్ గుగులోతు పంతు సిపిఎం నాయకులు జోనిపోయిన గురవయ్య, గుగు లోతు నరేష్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇచ్చిందని, వాటిని మరమ్మత్తులు చేయించే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకోవాలని కోరారు. ఆ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులు ప్రతిరోజు భయాందోళనతోనే కాలం గడుపుతున్నారని, ఇల్లు ఇచ్చింది జీవించడం కోసమేనని నరకయాతన కోసం కాదని అధికారులు చొరవ చూపాలని కోరారు. దీంతో మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ స్పందిస్తూ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజావాణి అధికారుల బృందం వచ్చి ఇళ్లను పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రావినూతల గ్రామ శాఖ కార్యదర్శి మంద వీరభద్రం కొంగర బూసియ్య లబ్ధిదారులు చిత్రాల సుహాసిని, తుడుం జ్యోతి, తాళ్లూరి దయామని, ఏసుకోగు రమేష్, మర్రికంటి రేణుక, ధరావత్ శ్రావణి, రావూరి లీల తదితరులు పాల్గొన్నారు.

### ఆర్వో ప్లాంట్ మూలన పడింది

గతంలో ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉపయోగపడే విధంగా ఆర్వో ప్లాంట్ నిర్మించారని ఆరో ప్లాంట్ ద్వారా గ్రామస్తులకు మంచినీటి సమస్య తీరుతుందని, కానీ మూడు నెలల నుంచి ఆరో ప్లాంట్ మూలన పడిందని రామినూతల గ్రామస్తులు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఆర్ఓ ప్లాంట్ కూడా నిధులు మంజూరు చేసి మరమ్మత్తు పనులు చేయించాలని ఆ విన్నపత్రంలో సిపిఎం నాయకులు కోరారు. దీంతో ఎంపీడీవో స్పందిస్తూ వెంటనే ఎస్టిమేషన్ వేయించి ఏ రకంగా మరమ్మత్తులు పనులు చేయించాలో నిర్ణయిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ నిధులు అయితే ఎలా, ఒకవేళ ఎక్కువ నిధుల అవసరమైతే ఎలా మరమ్మత్తులు చేయించాలో పరిశీలిస్తామని, ఏది ఏమైనా తప్పనిసరిగా ఆర్వో ప్లాంట్ మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు.

---

# రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ప్రాక్టీసెస్ స్కూల్ గా ఎంపిక అయిన ప్రాథమిక పాఠశాల చెన్నూరు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 25 :**




తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీచర్చ్ , శిక్షణ వారు రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాలలుగా ఎంపిక చేసిన వాటిలో ఖమ్మం జిల్లా నుండి ప్రాథమిక పాఠశాల చెన్నూరు ఎంపిక అయినట్లు సమాచారం అందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ తెలిపారు. పాఠశాలలో నో కాస్ట్ లో కాస్ట్ మెటీరియల్ తో బోధనో పకరణాలు తయారు చేసే విధానం తో పాటు క్లాస్ రూమ్ టీచింగ్లో ఆ బోధనోపకరణాలను ఎలా ఉపయోగించుకోవాలో పాఠశాల విద్యార్థులతో వీడియో తయారుచేసి యూట్యూబ్లో అందరికీ అందుబాటులో ఉంచినట్లు , వినూత్నంగా ఆకర్షణయంగా బోధనోపకరణాలను తయారుచేసి వీడియో రూపంలో అందరికీ అందుబాటులో ఉంచినందుకు మా పాఠశాలను బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ 2024-2025 గా ఎంపిక చేసినట్లు తెలిపారు. కూడిక యంత్రం, ప్రాథమిక సంఖ్య అక్షర భావన యంత్రం, స్థాన విలువలు, సెంటెన్స్ మేకర్, సంఖ్య రేఖపై చతుర్విధ ప్రక్రియలు, ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరాసి గేమ్స్, మొదలుకు వాటిని తయారుచేసి పిల్లల సే వినియోగింపజేసినందుకుగాను మా పాఠశాలలో ఎంపిక చేసినట్లు దీనికి ఉపాధ్యాయులు కూడా సహకరించారు అని సుధాకర్ తెలిపారు. పి ఆర్ టి యు కల్లూరు అధ్యక్షులు పాకాల రమేష్, కార్యదర్శి చాంద్ సాహెబ్ మాట్లాడుతూ బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్ గా రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా నుండి ప్రాథమిక పాఠశాల చెన్నూరు మాత్రమే ఎంపిక అయిందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుధాకర్ , ఉపాధ్యాయులకు మండల పి ఆర్ టి యు పక్షాన అభినందనలు తెలియజేశారు.

---

# ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### – మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



రైతులకు అధిక ధరలకు విత్తనాలు ఎరువులు, క్రిమి సం హారక మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మధిర సహాయ వ్యవ సాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో బోనకల్, చింతకాని మండలాలకు చెందిన అధీకృత డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వర్ణ విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచా లన్నారు. నాణ్యమైన విత్తనాలను విక్రయించాలన్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు రసీదు ఇచ్చి పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపితే లైసెన్సు రద్దు చేస్తామన్నారు. లైసెన్సులు దుకాణంలో కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు.దుకాణం యొక్క పేరు,డోర్ నెంబరు, వ్యాపార సంస్థ పేరు తప్పనిసరిగా పెయింట్ వేసి ఉండాలని నిల్వాలు, ధరల పట్టిక కొనుగోలుదారులకు కనబడే విధంగా ఉంచాలని, ప్రతిరోజు నిల్వల పట్టిక తప్పనిసరిగా అప్ డేట్ చేయాలన్నారు. స్టాక్ రిజిస్టరు, బిల్లు పుస్తకం విధిగా మండల వ్యవసాయ అధికారి లేదా సహాయ వ్యవసాయ సంచాలకులచే సర్టిఫై చేయించుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ మార్చుకోవాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టరు లో ప్రొడక్ట్ వారిగా సరకు ఎవరి వద్ద కొన్నది విపులముగా ఇన్వాయిస్ నెంబర్, బిల్లు నెంబరు, డి.సి.నెంబరు తేదీ వారిగా వ్రాయాలన్నారు. సరుకు రాగానే తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేసి తర్వాత మాత్రమే అమ్మకాలు చేయాలన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగులమందులు వచ్చిన వెంటనే మండల వ్యవసాయ అధికారికి విధిగా తెలిపిన తర్వాత మాత్రమే అమ్మకాలను జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు బోనకల్, చింతకాని వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్ కుమార్, సోములపల్లి మానస వ్యవసాయ విస్తరణ అధికారులు గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి , బోనకల్, చింతకాని మండల డీలర్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాపాదాయాత్రను విజయవంతం చేయండి

## –తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నగరంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఈనెల 27 , 28 తేదీ లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని కోరుతూ ఈ మహాపాద యాత్ర చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వం లో ప్రారంభం కాబోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు , 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలనే తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ మహా పాద యాత్ర విజయంతం చేయుటకై ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనీ తెలంగాణ ఉద్యమకారులు అందరూ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం కి కనువిప్పు కలిగేలా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో రవిచంద్ర చౌహాన్ ,రాచమల్లు ఉమా యాదవ్ ,వడ్డే బోయిన వరలక్ష్మి , పెళ్లూరి విజయ కుమార్ , కామని అనంతలక్ష్మి , స్వరూప , పద్మ,ధనలక్ష్మి , ఆకారపు కృష్ణ వేణి, యకలక్ష్మి, పాల్గొన్నారు.

# పోలుపొంగు సంజీవయ్య మాదిగ చిత్రపటానికి ఘన నివాళి

## –ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరి ఆనందరావు మాదిగ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామ సర్పంచి పోలెపొంగు సంజీవయ్య మాదిగ యాక్సిడెంట్ కు గురై అకాల మరణ వార్త తెలుసుకొని వారి గ్రామం వెళ్లి సంజీవయ్య మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరి ఆనందరావు మాదిగ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాదిగ మాట్లాడుతూ పోలె పొంగు సంజీవయ్య గ్రామంలో ప్రజలకు ఎవరికి ఏ సమయంలో ఎటువంటి ఆపద అవసరాలు ఏర్పడ్డ ఆగమేఘాల మీద స్పందించి తన వంతు బాధ్యతగా ఆ ప్రజల కష్టసుఖాలలో మమేకమై గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు తలలో నాలుకల ఉండేవాడని ఈ సందర్భంగా గుర్తు చేసినారు సంజీవయ్య కుటుంబం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ కు ఆది నుండి నేటి వరకు వారి కుటుంబం మొత్తం కుటుంబ సభ్యులే గాని వాళ్ళ అన్నదమ్ములే గాని అందరూ ఉద్యమానికి ఉద్యమ అవసరాలకు చేదోడు వాదోడుగా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉద్యమ అవసరాల రీత్యా సహాయ సహకారాలు అందించినారని ఈ సందర్భంగా గుర్తు చేసినారు సంజీవయ్య కుటుంబానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా మండల గ్రామ కమిటీల ద్వారా ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు ఆనందరావు మాదిగ తెలియజేసినారు సంజీవయ్యకు భార్య పోలె పొంగు ధనమ్మ ఇద్దరు కుమారులు సాయి రాజు లు కలరు సంజీవయ్యకు నివాళులర్పించిన వారిలో గ్రామ మాజీ ఎంపీటీసీ సాలయ్య మాదిగ ఎడవల్లి వెంకటమ్మ మాదిగ పోలేపొంగు చిలకమ్మ మాదిగ పాల్గొన్నారు.

# మరిపెడ బంగ్లాలో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు ఘన స్వాగతం

## పలికిన తిరుమలాయపాలెం బిఆర్ఎస్ శ్రేణులు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**




మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ నగరంలో కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు ముఖ్యమంత్రి కలిసి రైతులని అక్రమంగా జైల్లో పెట్టి వారి వ్యవసాయ భూములు గుంజుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎదిరించి మేము భూములు ఫార్మ కంపెనీకి ఇయ్యమని గిరిజన రైతులు నిరసన తెలిపిన సందర్భంలో వారిపై అక్రమ కేసులు పెట్టి రైతులను గిరిజన రైతులను జైలు పాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసనగా నిరసనగా లగచర్ల గిరిజన సోదరీ సోదరీమణులకు జరిగిన అన్యాయానికి నిరసనగా సోమవారం మాజీ మంత్రివర్యులు తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కేటీఆర్ గారు కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాదు నుండి మరిపెడ బంగ్లా నుండి మహబూబాబాద్ వేస్తున్న సందర్భంగా మరిపెడ బంగ్లా కార్గిల్ సెంటర్ నందు బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆదేశాలతో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో ఈరోజు తిరుమలాయపాలెం మండలం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న గారి ఆధ్వర్యంలోగౌరవ కల్వకుంట తారక రామారావు కి ఘనంగా స్వాగతం పలికిన తిరుమలయపాలెం బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు చంద్రుతండా సర్పంచ్ మంచా నాయక్ .మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి భానోత్. దడిదల శ్రీను. కనుమర్లపూడి శ్రీనివాస్. తనయ్ ప్రకాష్ . జోగి లక్ష్మయ్య. జోగి వెంకన్న. రాచకొండ వీరేష్. అల్లి సురేష్ .అనపర్తి శీను. ఇండ్లరమేష్. దడుదల సాయి కృష్ణ .నరసింహా. బాధర బోయిన యాకన్న. తేజవత్అశోక్. కార్తీక్ గొల్లపూడి సాయి లక్ష్మణ్ ఇంకా మరికొందరు పాల్గొని ఘనంగా స్వాగతం పలికి మహబూబాబాద్ నిరసన కార్యక్రమానికి వెళ్లడం జరిగినది.

# ఎల్ హెచ్ పి ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి గా నరేష్ నాయక్ నియామకం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



లంబాడీ హక్కుల పోరాట సంఘం (ఎల్ హెచ్ పి ఎస్) ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా బయ్యారం మండలం బండ్ల కుంట తండ కు చెందిన బాదవత్ నరేష్ నాయక్ ను నియమించిస్తు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇతను ఎంటెక్ ఉన్నత విద్య పూర్తి చేశారు. ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదులుకొని తన జాతి బిడ్డల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వారిపై జరుగుతున్న దాడులు వేధింపులను అడ్డుకుంటూ ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పిస్తూ గత కాలంగా ముందుకు సాగుతూ లంబాడి హక్కుల పోరాట సమితిలో క్రీయాశీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆ సంఘం బయ్యారం మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర నాయకత్వం ఇతను తన జాతి ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి గా నియమించింది. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజవత్ వాసు నాయక్, జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని తన జాతి బిడ్డల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తానని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆఫీసులో సీఎం రిలీఫ్ ఫండ్ 30000 వేల రూపాయలు చెక్కు ను కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామంకు చెందిన బొల్లు రామారావుకు భట్టిగారి వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్ గారు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి గారు నల్లమోతు లక్ష్మయ్య గారు బాబురావు గారు పాల్గొన్నారు

# మాలలు మహాసభను జయప్రదం చేయండి...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్).**



మాలలు ఆత్మగౌరవం కాపాడుకుంటూ మన హక్కుల పరిరక్షణ, వర్గీ కరణ వ్యతిరేక పోరాటం కోసం వచ్చే నెల( డిసెంబర్) 1న హైద్రాబాద్ లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని అసంఘమ్ జిల్లా కన్వీనర్ గుంతేటి. వీరభద్రం పిలుపునిచ్చారు.వైరా నియోజకవర్గ మాలల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలో వర్గీకరణ వ్యతిరేక సమితి రాష్ట్ర కో కన్వీనర్ మోటపోతుల.బాబురావు అధ్యక్షతన సమ్మేళన సభ సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమాజంలో మాలలు పై ప్రభుత్వ పాలకులు వివక్షణ చూపుతున్నారని రాష్ట్ర జనాభాలో 32 లక్షల జనాభా ఉన్న మాలలకు సముచిత స్థానం కల్పించక పోగా ఎస్సి కులాల ను వర్గీకరణ పేరుతో చిచ్చురెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్గీకరణ వ్యతిరేకంగా పోరాడే పటిమ ప్రతి ఒక్కరిలో ఉంటేనే మన పిల్లల కు బంగారు భౌష్యత్ వుంటుందని అందరూ గ్రహించి వచ్చే నెల 1 న హైద్రాబాద్ లో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ సభ కు సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ లింగాల.రవికుమార్,దామల.సత్యనారాయణ అడ్వాకేట్ ప్రకాష్,స్థానిక నాయకులు కాశీమల్ల.సతీష్, కొనకంచి. శాంతకుమారి, తలారి. రాములు,మోష,ప్రసాద్,పోతురాజు.సురేష్,పాగ.యోన,కట్ట.జాన్,ముళ్ల గిరి.ఆనందరావు బాబురావు పాల్గొన్నారు.